


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 214 | ది. 29-10-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## సి-295 తయారీ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాని మోదీ



**గుజరాత్,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** గుజరాత్‌లోని వడోదరలో సి-295 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ కేంద్రాన్ని ప్రధాని మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో కలిసి ప్రారంభించారు. టాటా ల భాగస్వామ్యంతో ఎయిర్‌బస్ సంస్థ దీనిని నెలకొల్పింది. ఐరోపాకు చెందిన ఈ సంస్థ బయటి దేశాల్లో ఇటువంటి ఎయిర్‌క్రాఫ్ట్‌లను తయారుచేయడం ఇదే తొలిసారి. స్పెయిన్‌లో తయారైన ఈ రకానికి చెందిన కొన్ని విమానాలు గతేడాది నుంచే భారత్‌కు చేరుకోవడం మొదలైంది.

## హైకోర్టులో ముగ్గురు అదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకారం





**అమరావతి,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో అదనపు న్యాయమూర్తులుగా నియమితులైన ముగ్గురు న్యాయమూర్తులచే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు.ఈమేరకు సోమవారం హైకోర్టులోని మొదటి కోర్టు హాల్లో జరిగిన కార్యక్రమంలో మహేశ్వరరావు కుంచెం (అలియాస్ కుంచం),తూటా చంద్ర ధన శేఖర్ (అలియాస్ టిసిడి శేఖర్),చల్లా గుణరంజన్ లచే అదనపు న్యాయమూర్తులుగా చీఫ్ జస్టిస్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో అత్యంత నిరాడంబరంగా జరిగిన ఈఅదనపు న్యాయమూర్తుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలోని పలువురు న్యాయమూర్తులు,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్,ఏపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి,హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం,డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పి.పొన్నారావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ డా.వై.లక్ష్మణరావు,పలువులు రిజిస్ట్రార్లు, బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ల నిర్మాణానికి స్థల వితరణకు ముందుకొచ్చిన వృద్ధురాలు నరిశెట్టి రాజమ్మ

● అభినందించిన సీఎం చంద్రబాబు నాయుడు



**అమరావతి,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** పేదల కోసం ప్రభుత్వం నిర్మించే ఇళ్లకు స్థలం వితరణ చేసేందుకు సత్తెనపల్లికి చెందిన ఓ వృద్ధురాలు ముందుకొచ్చారు. తమ గ్రామంలోని 15 పేద కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్లు నిర్మిస్తే అందుకు తాను తన సొంత స్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. పల్నాడు జిల్లా, నకరికల్లు మండలం, కమ్మవారిపాలెంనకు చెందిన నరిశెట్టి రాజమ్మ సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిసి వరద బాధితుల సహాయార్థం చెక్కు అందించేందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో తమ గ్రామంలో ఇళ్లు లేని పేద కుటుంబాలు ఉన్నాయని, వారికి ప్రభుత్వం తరపున ఇళ్లు మంజూరు చేస్తే అందుకు అవసరమైన 2 లేదా 3 సెంట్ల చొప్పున స్థలం సమకూర్చుతానని తెలిపింది. త్వరలో గృహ నిర్మాణ పథకం ప్రారంభం అవుతుందని, ఆ సమయంలో అధికారులు సంప్రదిస్తారని సీఎం చంద్రబాబు ఆమెతో అన్నారు. పేదల ఇళ్ల నిర్మాణం కోసం స్థలం ఇచ్చేందుకు ఉదారంగా ముందుకొచ్చిన రాజమ్మను సీఎం చంద్రబాబు అభినందించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు... వైసీపీలో ఫుల్ సైలెన్స్




**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** తమ బలం ఏంటో చూసుకోవడంతో పాటు ప్రజాభిమానం ఎలా ఉందో కొలమానానికి ఈ ఎన్నికలు దోహదపడతాయి. ఎన్నికలు అన్నవి రాజకీయ పార్టీలకు అత్యవసరం. ప్రతీ విద్యార్థికి పరీక్షలు ఉన్నట్లుగానే రాజకీయ పార్టీలకు ఎన్నికలే పరీక్షలు. తమ బలం ఏంటో చూసుకోవడంతో పాటు ప్రజాభిమానం ఎలా ఉందో కొలమానానికి ఈ ఎన్నికలు దోహదపడతాయి. అంతే కాదు తప్పులు ఒప్పులు అన్నవి కూడా తెలుస్తాయి. దిలా ఉంటే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు పై దాటింది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే సమయానికి అయిదారు నెలలు నిండుతాయి. అంటే ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ పూర్తి అవుతుంది. అంత మాత్రం చేత ప్రభుత్వం మీద ప్రజలు అపుడే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు అని కాదు. ప్రభుత్వం ఇంకా సర్దుకుంటుందని తమ సమస్యలు డిమాండ్ల పట్ల నెమ్మదిగా అయినా స్పందిస్తుంది అని ఇంతకాలం టైం ఇస్తారు. అవి కనుక ఆ మీదట కూడా నెరవేరకపోతే మెల్లగా అసంతృప్తి మొదలవుతుంది. అది కాస్తా తీవ్రంగా మారి ఆ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ఆలోచన రావాలి అంటే కనీసం ఏడాది టైం అయినా అవసరం పడుతుంది. అయితే టీడీపీ కూటమికి హనీమూన్ పీరియడ్ ముగిసీ ముగియక ముందే ఎమ్మెల్సీ ఎన్నికలు రావడం ఒక విధంగా మంచి అడ్వాంటేజ్ అని అంటున్నారు. మరో వైపు చంద్రబాబు ఒక్కో విషయం మీద తన ప్రభుత్వం విధానాలను యాక్షన్ ప్లాన్ ని ప్రకటిస్తున్నారు. అన్నింటినీ షెడ్యూల్ చేస్తూ వస్తున్నారు. ఒక నిర్దిష్ట కాల పరిమితిలో అమరావతి రాజధాని కానీ పోలవరం ప్రాజెక్ట్ కానీ పూర్తి చేస్తామని చెబుతున్నారు సంక్షేమ పథకాల విషయంలో అయితే ఒక్కో హామీని నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నారు. అభివృద్ధి అజెండాను కూడా జనంలో పెడుతున్నారు. ఇంకో వైపు ఇరవై లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెబుతున్నారు. ఇవన్నీ జనంలో ఉండగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రభుత్వం మీద ఏ మేరకు విశ్వాసం ఉంచారు అన్నది తెలుస్తుంది. నిజానికి పట్టభద్రులలో యువత ఎక్కువగా ఓటర్లుగా ఉంటారు. వారు అపుడే తొందరపడి కూటమికి యాంటీగా ఓట్లు వేస్తారని చెప్పడానికి లేదు అని అంటున్నారు. అంతే కాదు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే జిల్లాలు చూస్తే కృష్ణా గుంటూరు, అలాగే ఉభయ గోదావరి జిల్లాలు. ఈ నాలుగు జిల్లాలలో కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. టీడీపీ జనసేన కడు బలంగా ఉన్నాయి. అదే సమయంలో వైసీపీ 2019 తప్పించి 2014లోనూ అంత బలంగా ఇక్కడ లేదు. 2024లో చూస్తే మొత్తం ఎక్కడా బోణీ కూడా కొట్టలేక చతికిలపడింది. అంతే కాదు గత నాలుగైదు నెలలుగా చూసుకుంటే వైసీపీ నుంచి వరసబెట్టి నేతలు కూటమి పార్టీలలోకి పోతున్నారు. రాజకీయంగా వైసీపీ ఇబ్బంది పడుతోంది.

## ప్రతి బాధితుడికీ పరిహారం అందించాం

● వరద బాధితులకు అపోహలు వద్దు.. ● అర్హులైన బాధితులకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఇప్పటికీ ఉంది.. ● సీఎం ఆదేశాలతో బాధితులకు మెరుగైన సాయం అందింది.. ● ఏ ఒక్కరికీ సాయం రాలేదనే ప్రశ్నే లేకుండా పరిహారం పంపిణీ చేశాం.. ● చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పరిహారం అందజేశాం.. ● సాయం అందలేని అర్హులు ఇప్పటికీ దరఖాస్తు చేసుకోవచ్చు.. ● పరిశీలించి, అర్హులైతే తప్పకుండా సాయం అందజేస్తాం.. ● దుష్ప్రచారాలు నమ్మకండి.. ● ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా విజ్ఞప్తి



**అమరావతి,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** విజయవాడలో వరదలకు దెబ్బతిన్న ప్రతి బాధితుడికి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పరిహారం అందించిందని రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరద బాధితులు తమకు న్యాయంగా అందాల్సిన పరిహారం పొందడానికి ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించి, నష్టాన్ని అంచనా వేసి బాధితులకు పరిహారం అందజేసి అండగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మానవతా ధృక్పథంతో వ్యవహరించి, బాధితుల పట్ల ఎంతో ఉదారంగా వ్యవహరించడమే కాకుండా, ఏ ఒక్క బాధితుడికి కూడా పరిహారం అందలేదన్న మాటే వినిపించకూడదని అధికారులను ఆదేశించారని, ఆయన ఆదేశాల ప్రకారం బాధితులందరికీ పరిహారం అందజేశామని చెప్పారు. వరదల్లో నష్టపోయిన బాధితుల వివరాలన్నీ అత్యంత పారదర్శకంగా గ్రామ వార్డు సచివాలయల్లో ప్రదర్శించి వారికి పరిహారం అందజేశామన్నారు. మొత్తం రూ.238.38 కోట్లు 1,46,318 మంది బాధితులకు నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేశామని తెలిపారు. వరద పరిహారం పొందాల్సిన బాధితుల్లో చాలా మంది తమ బ్యాంకు ఖాతాల్లో పొరబాట్లు ఉండటం, సరైన వివరాలు అందించకపోవడంతో వాటిని మళ్లీ తనిఖీ చేసి, ఆ పొరబాట్లన్నీ సరిదిద్ది, ఇతర సాంకేతిక సమస్యలను కూడా పరిష్కరించి నేరుగా బాధితుల ఖాతాల్లోనే నగదు జమ చేశామన్నారు.

**కలెక్టరేట్ లోనే సీఎం మకాం..** విజయవాడకు వరదలు వచ్చిన సమయంలో దేశంలో ఏ ముఖ్యమంత్రి స్పందించని రీతిలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారని చెప్పారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయాన్నే సీఎం కార్యాలయంగా మార్చుకుని 10 రోజుల పాటు రేయింబవళ్లు అక్కడే సీఎం ఉండి, వరద సహాయక చర్యలను పర్యవేక్షించారని సిసోడియా తెలిపారు. విజయవాడ వరద ప్రభావిత ప్రాంతాల్లో మళ్లీ మామూలు స్థితి వచ్చిన తరువాతే ముఖ్యమంత్రి కలెక్టరేట్ వదలి ఇంటికి వెళ్లారని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం మొత్తం రేయింబవళ్లు శ్రమించి వరద బాధితులకు సహాయక చర్యలు అందించారన్నారు.

**నిబంధనలకు మించి సాయం..** వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం మానవతా దృష్టితో వ్యవహరించిందన్నారు. వరద బాధితులకు సాయం అందించడంలో ఉదారంగా వ్యవహరించి, ఎన్.డి.ఆర్.ఎఫ్ నిబంధనలకు మించి సాయం అందించామన్నారు. బాధితులందరికీ ప్రయోజనం చేకూర్చాలన్నదే ప్రభుత్వ ఆశయమబని, దానికి అనుగుణంగా ప్రత్యేక జీఓ జారీ చేసేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారని చెప్పారు. ఏ ఒక్క బాధితుడికీ సాయం అందలేదనే ప్రశ్న తలెత్తకుండా యంత్రాంగం పరిహారం అందజేసిందన్నారు.

**ఇప్పటికీ అవకాశముంది..** వరద బాధితులందరికీ నష్టపరిహారం అత్యంత పారదర్శకంగా అందించామని సిసోడియా వెల్లడించారు. ఇప్పటికీ కూడా ఎవరైనా అర్హులైన బాధితులకు ఎక్కడైనా పరిహారం అందలేదంటే వారు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశముందని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నష్టం అంచనా వేసే సమయంలో ఇంట్లో లేని బాధితుల ఫిర్యాదుల నమోదుకు మరోసారి అవకాశం కల్పించామన్నారు. బాధితులు తమ పేర్లను నమోదు చేసుకోవడం కోసం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక"ను ఏర్పాటు చేశామన్నారు. వరద బాధిత ప్రాంతాల్లో బాధితులకు తగినంత న్యాయం చేశామని, బాధితులు కూడా వంద శాతం సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

**ప్రత్యేక జీఓతో సడలింపులు..** జీఓ నెంబరు 5 ప్రకారం ప్రకృతి వైపరీత్యాల కారణంగా రెండు రోజులు అంతకంటే ఎక్కువ కాలం ఇళు ముంపునకు గురై లేదా దెబ్బతిన్న కుటుంబాలకు మాత్రమే పరిహారం అందజేయడానికి వీలవుతుంది. అయితే దీనివల్ల వరద బాధితులు చాలా మంది నష్టపోయే ప్రమాదముండటంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితుల పక్షాన నిలబడి జీఓలో సడలింపులు చేసేలా ఆదేశాలిచ్చారన్నారు. ఎన్.డీ.ఆర్.ఎఫ్. నిబంధనల కిందకు రాని చిరు వ్యాపారులు, ఎం.ఎస్.ఎంఈలు, దెబ్బతిన్న వాహనాలు అన్నిటికీ పరిహారం అందేలా నిబంధనలకు సడలిస్తూ ప్రభుత్వం జీఓ నెంబరు 13ను జారీ చేసి బాధితులందర్నీ ఆదుకుందని తెలిపారు.

## అభిమాన నేతకు పేద విద్యార్థిని తీపి జ్ఞాపిక

● ఆనందంతో పొంగిపోయిన చంద్రబాబు



**అమరావతి,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** తన అభిమాన నాయకుడిని నేరుగా కలిసి తీపి జ్ఞాపికను అందించింది ఓ విద్యార్థిని. విజయవాడ పడమట విశ్వవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థిని లాస్యకు చంద్రబాబు అంటే అంతులేని అభిమానం. తన స్వహస్తాలతో గీసిన బాబుగారి రేఖాచిత్రాన్ని తీసుకొని సోమవారం సచివాలయానికి వచ్చింది. తాను గీసిన చిత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేయడంతో ఆయన ఆనందంతో మురిసిపోయారు. "సంపద సృష్టించి పేదవారికి పంచి ఇచ్చే పెన్నిధికి ఒక పేద విద్యార్థి ఇచ్చే చిరుజ్ఞాపిక' అంటూ చిత్రంపై రాసింది. ఇది చూసి ముగ్ధుడైన చంద్రబాబు లాస్యను అభినందించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు.

## అమెరికాలోనూ మంత్రి నారా లోకేష్ కు అభిమానుల తాకిడి!

● ఓ వైపు ఇన్వెస్టర్స్ తో వరుస భేటీలు... మరో వైపు పార్టీ కేడర్ తో ఫోటోలు



**శాన్ ఫ్రాన్సిస్కో,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** పెట్టుబడుల సాధన కోసం అమెరికా వెళ్లిన రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కు అక్కడ కూడా అభిమానుల తాకిడి తప్పలేదు. శాన్ ఫ్రాన్సిస్కోలో ఒకవైపు పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలతో క్షణం తీరికలేకుండా బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు తమను కలిసేందుకు వచ్చిన అభిమానులను నిరాశపర్చకుండా ఫోటోలు దిగారు. శాన్ ఫ్రాన్సిస్కోలో మంత్రి బసచేసిన ఫోర్ సీజన్స్ హోటల్ వద్దకు వచ్చిన సుమారు 200 మంది పార్టీ కార్యకర్తలు, అభిమానులతో ఫోటోలు దిగిన లోకేష్ వారిని ఆప్యాయంగా పలకరించి వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. ఇదిలావుండగా 2వరోజు మంత్రి లోకేష్ పలువురు పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. గూగుల్ సిటిఓ ప్రభాకర్ రాఘవన్, జనరల్ అటమిక్స్ సిఇఓ డాక్టర్ వివేక్ లాల్, నియోట్రైబ్ వెంచర్స్ ఫౌండర్ కిట్టూ కొల్లూరి, జనరల్ కేటలిస్ట్ ఎండి నీరజ్ అరోరా, ఐ స్పేస్ ప్రెసిడెంట్ రాజేష్ కొత్తపల్లి, సిఎఫ్ఓ ప్రసాద్ పాపుదేసి, గూగుల్ మాజీ అధికారి సారిన్ సువర్ణ, స్కియోటా కంపెనీ ప్రతినిధులతో మంత్రి లోకేష్ వన్ టు వన్ భేటీ అయ్యారు. రాష్ట్రంలో కొత్తగా తెచ్చిన పారిశ్రామిక పాలసీలు, ప్రోత్సాహకాలను మంత్రి లోకేష్ వారికి వివరించారు.

## ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

● త్వరలోనే అందుబాటులోకి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలు ● తిరుపతి జిల్లా ఎన్డీఏ ముఖ్య నాయకుల సమావేశంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



**తిరుపతి,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** క్రీడారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉందని, రానున్న రోజుల్లో ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశంలో సోమవారం ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అలాగే జిల్లా ఇంచార్జి మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టాక తొలి సమావేశం కావడంతో జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ఏపీలో 2014 నుంచి 2019 మధ్యలో చేపట్టిన క్రీడా వికాస కేంద్రాలు, ఇండోర్ అవుట్‌డోర్, మల్టీపర్పస్ స్టేడియంల నిర్మాణాలు 90శాతం పూర్తయ్యాయన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వల్ల ఆ పనులన్నీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మళ్లీ అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్రీడారంగంపై దృష్టి సారించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేవీకేలు, ఇండోర్ అవుట్‌డోర్, మల్టీపర్పస్ స్టేడియంల పనులను వేగవంతం చేసి సత్వరమే వాటిని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. వీటివల్ల కుగ్రామాల్లోని పేదక్రీడాకారులకు మేలు జరుగుతుందన్నారు. అలాగే 2027లో రాజధాని అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించాలనే దృఢ సంకల్పంతో సీఎం నారా చంద్రబాబునాయుడు ఉన్నారని, దానికోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు. అలాగే తిరుపతి జిల్లాకు చెందిన తనకు శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని, తిరుపతి జిల్లా వాసిగా ఈ జిల్లాలో నిలిచిపోయిన కేవీకేలు, స్టేడియంల నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రజాప్రతినిధులందరి సహకారం అవసరమని కోరారు. ముఖ్యంగా తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉన్న సత్యప్రసాద్ కూడా సహకరిస్తే తిరుపతి జిల్లాలో క్రీడారంగం అభివృద్ధి పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## వచ్చే 5 సంవత్సరాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పనే ప్రభుత్వ లక్ష్యం

● సీడాప్ ఆధ్వర్యంలో ఇకపై ఏటా లక్ష ఉద్యోగాలు ● సీఎం చంద్రబాబు లక్ష్యానికి అనుగుణంగా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ● యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికలు ● ప్రైవేట్ సెక్టార్ లో ఈ ఏడాదిలో 2.5 లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళికలు.. ● 'సృజనాత్మకత, భవిష్యత్ నైపుణ్యాలపై వర్క్ షాప్‌లో సీడాప్ ఛైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి వెల్లడి



**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక వర్గాలతో స్నేహపూర్వక వైఖరి కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్థిక పురోగతిని వేగవంతం చేసేందుకు కృతనిశ్చయంతో ఉందని సొసైటీ ఫర్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రైజ్ డెవలప్ మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీడాప్) చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. సోమవారం విజయవాడ సీడాప్ కార్యాలయంలో సృజనాత్మకత భవిష్యత్తు నైపుణ్యాలపై నిర్వహించిన వర్క్ షాపులో సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఇప్పటికే 6 కొత్త పారిశ్రామిక విధానాలను ప్రకటించారని.. అవన్నీ పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడిదారులకు అనుకూలంగా ఉన్నాయన్నారు. సీడాప్ నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ, ఉపాధి కార్యక్రమాలు అటు ప్రధానమంత్రి మోడీ విజన్ అయిన వికసిత్ భారత్ 2047, ఆత్మనిర్భర్ భారత్‌కు..మన సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర 2047 విజన్‌కు దగ్గరగా ఉన్నాయన్నారు. వీరి దార్శికతతో రూపొందించిన విజన్ మన తెలుగువారు ప్రపంచవ్యాప్తంగా అపారమైన అవకాశాలు పొందడానికి అనుగుణంగా ఉన్నాయని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆంధ్రప్రదేశ్‌ను అత్యుత్తమ నైపుణ్యాలు కలిగిన యువతకు గమ్యస్థానంగా మార్చాలన్న కృతనిశ్చయంతో పనిచేస్తున్నామన్నారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ సెన్సస్ పేరుతో నైపుణ్య గణన కార్యక్రమం చేపడుతున్నా మన్నారు. ఇది మన ప్రజల నైపుణ్యాలను గుర్తించి వాటిని మ్యాపింగ్ చేయడానికి ఉద్దేశించిన కార్యక్రమని, దేశానికి కూడా ఒక మార్గదర్శకం కానుందన్నారు. మరోవైపు సీడాప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 1.36 లక్షల మంది యువతకు శిక్షణ ఇచ్చామని, వీరిలో 1.04 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. సీఎం చంద్రబాబు లక్ష్యమైన వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనకు అనుగుణంగా.. ఇక నుంచి ఏడాదికి లక్ష ఉద్యోగాలు కల్పించడంతోపాటు ఉద్యోగాలు ఇచ్చే ఎంట్రప్రెన్యూర్లను కూడా తయారు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని దీపక్ రెడ్డి తెలిపారు. సీడాప్ సంస్థ ప్రస్తుతం డీడీయూజీకేవై కార్యక్రమాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో మరో 12 శిక్షణా కార్యక్రమాలను చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా నైపుణ్య శిక్షణకి వన్ స్టాప్ సెంటర్ గా మారబోతోందన్నారు. మా లక్ష్యాలు సమర్థవంతంగా ముందుకు సాగడానికి సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు, పరిశ్రమ భాగస్వాములతో, శిక్షణ భాగస్వాములతో సంప్రదింపులు జరిపి ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పించాలని భావిస్తున్నామని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. అంతేకాకుండా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) లను ఏర్పాటు చేయాలని పలు సెక్టార్ స్కిల్ కౌన్సిల్స్ (ఎస్ఎస్సీ)లను కూడా ఆహ్వానించామని.. స్థానిక పరిశ్రమలు, కమ్యూనిటీలకు మద్దతు ఇచ్చేందుకు కొత్త క్లస్టర్ నమూనాల అభివృద్ధిని ప్రోత్సహిస్తున్నామని ఆయన తెలిపారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలను తగ్గించడానికి వీలవుతుందన్నారు. సంస్థ ద్వారా శిక్షణ పొందిన వారికి అంతర్జాతీయస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించడంపైనా చురుగ్గా పనిచేస్తున్నామన్నారు. నైపుణ్య శిక్షణలో ఆచరణాత్మకంగా, సమర్థవంతంగా అమలు చేయడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైతే వెంటనే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని 'భారతదేశానికే నైపుణ్య రాజధాని'గా మార్చే దిశగా ముందుకు సాగుతున్నామన్నారు. ఇందుకోసం ఇప్పటికే ఏపీఐఐసీ, ఎంఎస్ఎంఈ, ఏపీటీడీసీ, లిడ్ క్యాప్, మారిటైమ్ బోర్డు వంటి ఇతర కార్పొరేషన్ల చైర్మన్లతో కూడా సమావేశమై అందరి లక్ష్యమైన స్కిల్ ఏపీ దిశగా సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించుకున్నామని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. ఈ వర్క్ షాపులో సీడాప్ సిఇఓ ఎన్ కె వి. శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. శ్యామ్, 22 సంస్థలు మరియు పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**వార్తాప్రభ - పంచాంగం**

**29-10-2024 మంగళవారం**

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షఋతువు, జ్యేష్ఠమాసం, కృష్ణపక్షం. ఆషాఢమాసం, శుక్లపక్షం

తిథి : ద్వాదశి 10:32 వరకు
నక్షత్రం : ఉత్తర 06:33 వరకు
వర్జ్యం : 09:07 నుండి 10:33 వరకు
దుర్ముహూర్తం : 08:21 నుండి 09:07 వరకు
రాహుకాలం : 02:53 నుండి 04:19 వరకు
మంచి సమయం : లేదు
సూర్యోదయం : 5:57 కి
సూర్యాస్తమయం : 5:39 కి

# ఘనంగా పీఎంపీల అవగాహన సదస్సు



**కాకినాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ (ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కాకినాడ సిటీ ,రూరల్ పెదపూడి మండలాల ఆధ్వర్యంలో కాకినాడ గాంధీ భవన్ నందు సర్వసభ్య సమావేశం,వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు యూనిట్ అధ్యక్షులు సిహెచ్ ఏడుకొండలు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాకినాడ అరుణ హాస్పిటల్ వారిచే న్యూరో సర్జరీపై వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగినది. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ బి రాజా గోపి కృష్ణచే పక్షవాతం వచ్చిన వెంటనే రోగికి సరైన సమయంలో వైద్య చికిత్స అందిస్తే అంగవైకల్యం రాకుండా పూర్తిగా నివారించవచ్చు అని తెలిపారు. బ్రెయిన్ సంబంధిత వ్యాధులపై తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి సభ్యులకు వివరించారు. ఈ సమావేశానికి అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ చవ్వాకుల శేషగిరిరావు, డాక్టర్ చవ్వాకుల హిమబిందు,అరుణ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ నూకల బలరాం నాయుడు, మేనేజింగ్ పార్ట్నర్ కె ఎస్ ఎన్ బాబు కాకినాడ జిల్లా అధ్యక్షులు కెవెస్ ప్రసాద్, సెక్రటరీ కె.శ్రీనివాసరావు ట్రెజరర్ రవికుమార్ కాజులూరు, కరప మండల అధ్యక్షులు జె వి వి సూర్య నారాయణమూర్తి, సెక్రెటరీ ఆర్.వినాయక కుమార్, కే ఎస్. ఆచార్యులు,షేక్ బాబ్జి, రేవు రాంబాబు, తాళ్ళరేవు సెక్రెటరీ షేక్ రెహమాన్, షరీఫ్ మొదలైన సభ్యులు విచ్చేసారు.

# తొలగించిన వివో ఏ ను విధుల్లోకి తీసుకోండి : హైకోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా వివోఏ గా విధులు నిర్వహిస్తున్న వారిని ఎటువంటి నోటీసు లేకుండా తొలగించడానికి సవాల్ చేస్తూ ఒక్కరు హైకోర్టు కి వెళ్లారు. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో 29 కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా హైకోర్టుకు వెళ్ళిన కేసులో ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలంలో పనిచేస్తున్న వి.వో. ఏ. సంబంధించిన కేసు పై హైకోర్టు ఫైనల్ ఆర్డర్ జారీ చేశారు. హైకోర్టులో విచారణ జరిపి ఎటువంటి నోటీసుల ఇవ్వకుండా విధులు తొలగించడం కుదరదని విధులు కొనసాగే విధంగా ఆదేశాలు ఇచ్చారు. హైకోర్టు ఆదేశాలు కూడా లెక్కచేయకుండా అధికారులు నిర్లక్ష్యం వివరిస్తున్నారనీ, వారిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి డెవలప్మెంట్ పంచాయతీరాజ్ సెక్రెటరీ కి విన్నవించుకున్నారు. పంచాయతీ రాజ్ కమిషనర్ ఆంధ్రప్రదేశ్ ఇందిరా కాంతి పథకం సర్ప సి ఓ కు శుక్రవారం నాడు మెమో జారీ చేశారు. తొలగించిన వివోఓ వెంటనే విధుల్లో తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

# గ్రంధాలయం లో దియా మేకింగ్ (దీపాలంకరణ తయారీ) పోటీలు





**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** ఠాగూర్ స్మారక గ్రంథాలయం గవర్నర్ పేట నందు దీపావళి పండుగ సందర్భంగా విద్యార్థులకు దియా మేకింగ్ (దీపాల తయారీ) పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా, ఆసక్తిగా పాల్గొని తమలోని సృజనాత్మకతకు పదును పెట్టీ రకరకాల దీపాలను తయారు చేశారు.వాటిని అందంగా అలంకరించి విభిన్న దీపాలను తయారు చేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆట , పాటల్లో కూడా రాణించాలని అన్నారు. వారిలో దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, పాఠకులు, గ్రంథాలయాధికారిణి కె.రమా దేవి సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలలో వెంటనే సర్దుబాటు ప్రక్రియ చేయాలి

- **పని సర్దుబాటులో మిగులుగా ఉన్న ఉపాధ్యాయులను అవసరమైన పాఠశాలలకు సర్దుబాటు చేయండి.**
- **పభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి**

**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సెప్టెంబరు అక్టోబర్ నెలలో పదవి విరమణ చేసిన కాలేజీల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఉన్న ఉపాధ్యాయులను డిసెండింగ్ ఆర్డర్లో అవసరమైన పాఠశాల లకు సర్దుబాటు చేయాలని ప్రభుత్వానికి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. పదవీ విరమణ ద్వారాను, దీర్ఘకాలిక సెలవులు, మెడికల్ లీవ్ లు, లాంగ్ లీవ్ల ద్వారా ఏర్పడినటువంటి ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన అక్కడ పాఠ్యాంశాల బోధన లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఇప్పటికే నిఖిల్ గా ఉన్నావు ఉపాధ్యాయులను కొన్ని పాఠశాలలకు పంపగా ఇంకా సర్కస్ గా ఉన్న వారిని అదే పాఠశాలలో కొనసాగిస్తున్నారనీ, వారిని అవసరమైన పాఠశాలకు డిప్యూటేషన్ వేయాలని దీని కోసం విద్యార్థుల సంఖ్య ఆధారంగా డిసెండింగ్ ఆర్డర్లో పూర్తి చేయాలని వివరించారు.

# యోగా లో సాత్విక కు గోల్డ్ మెడల్..



**చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** హైదరాబాద్ లో ఆదివారం జరిగిన మూడవ రాష్ట్ర స్థాయి యోగ కాంపిటీషన్ -2024 లో పమిడిపాటి సాత్విక బంగారు పతకం సాధించింది.. ప్రపంచ ఆక్యుపేషనల్ థెరపి డే సందర్భంగా ఆది యోగి పరమేశ్వర యోగా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో యోగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో చల్లపల్లి ఆర్ ఐ ఘంటసాల కృష్ణ మోహన్ పెద్ద కుమార్తె రమ్య వల్లి, రవి శంకర్ ల కూతురు సాత్విక అద్భుత ప్రదర్శనతో గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. చిన్నారి సాత్విక రాష్ట్ర స్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించటం పట్ల పలువురు సాత్విక ను అభినందించారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలలో భాగమైన యోగవిద్య లో చిన్నారి సాత్వికను ప్రోత్సహిస్తున్న తాత , చల్లపల్లి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఘంటసాల కృష్ణమోహన్, తల్లిదండ్రులు రమ్యవల్లి -రవిశంకర్ లను పలువురు అధికార, అనధికార ప్రముఖులు అభినందించారు.

# బాపులపాడు పంచాయతీ ఇంఛార్జి కార్యదర్శి గా అంజన

**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** బాపులపాడు పంచాయతీ ఇంఛార్జి కార్యదర్శి గా సన్నాల అంజన సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం కార్యదర్శి గా పనిచేస్తున్న పూర్ణేశ్వరి గత కొన్ని రోజులుగా శలవు పెట్టటంతో రేమల్లే కార్యదర్శిగా పనిచేస్తున్న అంజన ను ఇంఛార్జి గా నియమిస్తూ ఎం డి ఓ జోగేశ్వరరావు ఉత్తర్వులు జారీచేశారు.

# తండ్రి జ్ఞాపకార్థం పేదలకు బోజన ఏర్పాట్లు చేసిన అల్లాడిశెట్టి కుటుంబ సభ్యులు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** తండ్రి అల్లాడిశెట్టి బసవారావు 6 వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం మధ్యాహ్నం హనుమాన్ జంక్షన్ నాలుగు రోడ్ల కూడలిలో కుమారులు భోజనం సౌకర్యం కల్పించారు. ఆర్ టి సి బస్ స్టాండ్ ఎదురుగా గల సాయినాథ్ , రాఘవేంద్ర హొటల్స్ యాజమాన్యం వినూత్నంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కుమారులు అల్లాడిశెట్టి రాఘవ, అల్లాడిశెట్టి నాగేశ్వరరావు లు 150 మందికి బోజన సౌకర్యం కల్పించారు.

# వరద బాధితులకు మచిలీపట్నం గోల్డ్ కవరింగ్ అసోసియేషన్ సహాయం



**మచిలీపట్నం,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో ఏ విపత్తు సంభవించిన మేము సైతం అంటూ ముందు కొస్తుంది మచిలీపట్నం గోల్డ్ కవరింగ్ అసోసి యేషన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని అసోసియేషన్ సభ్యులు కలసి 5 లక్షల రూపాయల చెక్కును వరద బాధితుల సహాయనిధికి అందజేశారు. మచిలీపట్నం రోల్డ్ గోల్డ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎందరికో ఉపాధి అవకాశాలు కల్పిస్తోంది. కష్టాల్లో ఉన్నవారికి అన్ని విధాల ఆదుకుంటూ మేమున్నామంటూ భరోసా కలిగిస్తోంది. ముఖ్యంగా ఇల్లు కాలిపోయి నిరాశ్రయులైన కుటుంబాలకు గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు ఆర్థికంగా ఆదుకోవడంతోపాటు వంట సామాగ్రి కూడా అందిస్తున్నారు. ఇలా సభ్యులందరూ ఆ పరిశ్రమ యజమానులు కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటున్నారు. ఈ రోల్డ్ గోల్డ్ పరిశ్రమ వల్ల ఎక్కువగా మహిళలు ఇంటి దగ్గరే ఉండి రోల్డ్ గోల్డ్ నగలు తయారీకి రాళ్లు పొదగడానికి పనులు చేస్తూ ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుదుని కలసి 5 లక్షల చెక్కు అందించిన వారిలో గోల్డ్ ప్రిన్స్ అధినేత నరసింహారావు, ఎస్ ఎస్ ప్రసాద్, యూనియన్ అధ్యక్షులు సుబ్బారావు, ఉమామహేశ్వరరావు, మోటమర్రి బాబా ప్రసాద్, అక్కుమంతి రాజా తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ తరగతులు



**నూజివీడు,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** హైదరాబాద్‌కు చెందిన "మేడ్ ఈజీ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్" సహకారంతో ఆర్జీయూకేటీ నూజివీడు యొక్క "హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్" ఆర్జీయూకేటీ నూజివీడు మరియు శ్రీకాకుళం విద్యార్థులకు ఉచిత ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ తరగతులు మరియు GATE, మరియు IES పరీక్షల కోసం టెస్ట్ సిరీస్‌లను అందించే లక్ష్యంతో స్కాలర్‌షిప్ పరీక్షతో పాటు సమాచార అవగాహన సెషన్ ను నిర్వహించారు. మేడ్ ఈజీకి చెందిన సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్ శ్రీ జితేంద్ర తివారీ ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా వ్యవహరించారు. తన ప్రసంగంలో, Mr. తివారీ, గేట్, మరియు ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన కీలక అంశాలపై దృష్టి సారించారు, వివిధ కెరీర్ అవకాశాలను చర్చించారు మరియు టాపర్‌గా ఎలా ఉండాలనే దానిపై విలువైన చిట్కాలను పంచుకున్నారు. సమర్థవంతమైన గమనికలను రూపొందించడం యొక్క ప్రాముఖ్యతను కూడా అతను నొక్కిచెప్పారు మరియు రిక్రూట్‌మెంట్ యొక్క వివిధ దశలను విజయవంతంగా నావిగేట్ చేయడానికి వ్యూహాలను అందించారు. సెషన్‌కు మంచి స్పందన లభించింది, ఇంత ప్రయోజనకరమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ందుకు హయ్యర్ ఎడ్యుకేషన్ సెల్ ఇన్‌చార్జి ఎం. రామకృష్ణను డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.అమరేంద్ర కుమార్ తో పాటు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ బి. లక్ష్మణరావు అభినందించారు.

# పెద్దల సభకు హాజరు కాని బాధితులు



**విస్సన్నపేట,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామానికి చెందిన కట్ట పద్మావతి కుమారుని వివాహ పంచాయతీకి సంబంధించి పెద్దమనుషులు కొలువు తీరిన వేళ తల్లి కొడుకులు హాజరు కాకపోవడంతో పెద్దలు ఆగ్రహించారు. మీడియాకు ఒక వర్గం సమాచారం ఇచ్చినప్పుడు వేరొక వర్గం వివరణ కూడా కోరి ఉంటే బాగుంటుందని మీడియా సోదరులు సహకరించాలని వారన్నారు.

# విజయవంతంగా ఆర్‌బీఐ 90 క్విజ్ రాష్ట్రస్థాయి పోటీలు

- **రాష్ట్రస్థాయి విజేతగా ఐఐపీఈ-విశాఖపట్నం బృందం - ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్**



**విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) స్థాపించి 90 ఏళ్లు అయిన సందర్భంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆర్‌బీఐ90 జాతీయస్థాయి క్విజ్ పోటీల్లో భాగంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలు విజయవంతంగా ముగిసినట్లు ఆర్‌బీఐ రీజనల్ డైరెక్టర్ బషీర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత సెప్టెంబర్ 19-21 వరకు ఆన్‌లైన్ ఆధారంగా జరిగిన ప్రాథమిక క్విజ్‌పోటీలో ఉత్తమ ప్రతిభకనబరిచిన అండర్ గ్యాడ్యుయేట్ విద్యార్థుల బృందాలకు సోమవారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సోమవారం నోవాటెల్ హొటల్‌లో నిర్వహించిన ఈ పోటీల్లో 83 బృందాలకు చెందిన 166 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు వివరించారు. ఈ పోటీల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ (ఐఐపీఈ-విశాఖపట్నం)కి చెందిన కృతజ్ఞ శర్మ, ఉజ్వల్ నారాయణ్ బృందం విజేతగా నిలిచిందని.. అదే విధంగా స్ప్రెసెస్ డిగ్రీ కళాశాల ద్వితీయ స్థానంలో, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ (కర్నూలు) తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. మొదటిస్థానంలో నిలిచిన బృందానికి రూ. 2 లక్షలు, ద్వితీయ స్థానంలో నిలిచిన బృందానికి రూ. 1.5 లక్షలు, తృతీయ స్థానంలో నిలిచిన వారు రూ. లక్ష గెలుపొందగా వారికి మెగా చెక్‌లు అందజేసినట్లు తెలిపారు. విజేతగా నిలిచిన బృందం జోనల్ రౌండ్‌లో పోటీపడుతుందని.. జోనల్ రౌండ్ పోటీలు ఈ ఏడాది నవంబర్ 21-డిసెంబర్ 4 మధ్య జరుగుతాయని, అదే విధంగా జాతీయస్థాయిలో ఫైనల్ పోటీలు డిసెంబర్‌లో ముంబయిలో జరగనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆర్‌బీఐ ఎఫ్ఐడీడీ జీఎం మహన, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, అన్ని జిల్లాల ఎల్‌డీఎంలు తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ ఇండియా బాస్కెట్ బాల్ పోటీలకు ఎ.ఎన్.ఆర్. కళాశాల విద్యార్థులు



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాస్కెట్ బాల్ పోటీలు ధర్మ అప్పారావు కళాశాల, నుజివీడులో నిర్వహించడం జరిగింది. ఎ.ఎన్.ఆర్. కళాశాల విద్యార్థులు బాస్కెట్ బాల్ టోర్నమెంట్ లో పాల్గొనగా విశేష ప్రతిభ కనపరచిన బి.దేవదానం, బి.కాం. మొదటి సంవత్సరం మరియు ఎన్.వర్ధన్, బి.ఎస్.సి. ద్వితీయ సంవత్సరం వీరు జాతీయ స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు కృష్ణావిశ్వ విద్యాలయము కు ఎంపిక అయ్యారని క్రిస్ట్ యూనివర్సిటీ, బెంగళూరులో జరుగుబోవు సౌత్ ఇండియా బాస్కెట్ బాల్ పోటీలలో పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి పాలక వర్గ ప్రెసిడెంట్ శ్రీ యల్.ఆర్.కే. ప్రసాద్, సెక్రెటరీ అండ్ కరెస్పాండంట్ కె.ఎస్.అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వీర్ల గోపి మరియు అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేంకటేశ్వరుని ఆలయంలో కాకాని బాబు అరుణ ఆధ్వర్యంలో సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు



**హనుమాన్ జంక్షన్,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ లో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో సోమవారం ఉదయం ఉచిత సామూహిక శ్రీ రమా సహిత సత్యన్నారాయణ స్వామి వారి వ్రతములు వైభవంగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు చక్రావాధానుల సీతా రామచార్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ వ్రతాలకు కావలసిన పూజా సామాగ్రి పసుపు కుంకుమ గాజులు పూలు పండ్లు ఇతర పూజా సామాగ్రి దేవాలయ ఫౌండర్ ట్రస్టీ కాకాని బాబు అరుణ దంపతులు ఉచితంగా అందజేశారు. ప్రజల్లో భక్తిభావం పెంచేందుకు గత 2 సంవత్సరాలు గా కాకాని బాబు అరుణ దంపతులు ప్రతి నెల వేంకటేశ్వర స్వామి వారి సామూహిక వ్రతాలు, సత్యన్నారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహిస్తున్నారు. భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అత్యధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. భక్తులందరికీ. కాకాని అరుణ చేతుల మీదుగా స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# ఘనంగా బాలినేని వారి వివాహ రిసెప్షన్ వేడుక





**గుంటూరు,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** సీనియర్ జర్నలిస్టు బాలినేని రామారావు (ఏ.బి.ఎన్.) - సుభద్ర దంపతుల ఏకైక కుమారుడు చి. చంద్రహాస్, విజయవాడ వాస్తవ్యులు లయన్ పాలడుగు శ్రీనివాసరావు - మాధవి దంపతుల జ్యేష్ఠ పుత్రిక చి.ల.సౌ యశస్విని ల వివాహనంత వేడుక (రిసెప్షన్) ఆదివారం రాత్రి గుంటూరు రింగ్ రోడ్డు సిద్ధార్థ గార్డెన్స్ లో వైభవోపేతంగా జరిగింది. పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, వివిధ రంగాల రాజకీయ పక్షాల ప్రముఖులు, అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# క్రీడలతో మానసిక ఉత్తేజం పొందవచ్చు : కలెక్టరు ఆర్.మహేష్



**అమలాపురం/మల్కిపురం,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** క్రీడలు శారీరక మానసిక ఉత్తేజ పొందడంతోపాటుగా పోటీ తత్వాన్ని అలవర్చుకునేందుకు దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పాఠశాల క్రీడా శాఖ సమాఖ్య అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో 68వ ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పేరిట అండర్ 14, 17 బాల బాలికల బ్యాడ్మింటన్ టోర్నమెంట్, సెలక్షన్స్ 2024-25 పోటీలను ఎంవీఎన్ జెఎస్ ,ఆర్ వి కే డిగ్రీ కళాశాల నందు శ్రీరామ బ్యాడ్మింటన్ అకాడమీ మలికిపురం వారి సౌజన్యంతో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ జాతీయ గేమ్ ఫెడరేషన్ జెండాను, శాసనసభ్యులు దేవ వరప్రసాద్ రాష్ట్ర గేమ్ ఫెడరేషన్ జెండాను, ఉప విద్యాశాఖ అధికారి సూర్యప్రకాశరావు జిల్లా గేమ్ ఫెడరేషన్ జెండాను ఆవిష్కరించి క్రీడా పోటీలు ప్రారంభించారు. తొలుతగా క్రీడా జ్యోతి ర్యాలీని మల్కిపురం గాంధీ బొమ్మ సెంటర్ నుండి డిగ్రీ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోరిన విధంగా మండలానికి 10 ఆట స్థలాలను గుర్తించి ఉపాధి హామీ అనుసంధానంతో జంగిల్ క్లియరెన్స్, ఆట స్థలాలు మట్టితో ఎత్తు పెంచే కార్య క్రమాలు చేపడతామన్నారు పిల్లలకు మానసిక ఎదుగుదలతోపాటు శారీ రకంగా ఎదిగేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. నిర్వాహకులు క్రీడాకారు లందరకు సమాన అవకా శాలు కల్పిస్తూ క్రీడా పోటీలు పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. క్రీడాకారు లతో క్రీడా వసతులు గురించి పోటీలు విధి విధానాలు గురించి ఆరా తీశారు ముఖ్యంగా తల్లి దండ్రులు పిల్లలను చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రోత్సహిం చేందుకు ముందుకు రావాలని కోరారు. క్రీడలు శారీరక మానసిక ఎదుగుదలకు ఎంత దోహదపడతాయన్నారు. క్రీడా ప్రతిభను వెలికి తీసే విధంగా జిల్లాలో ఉన్న క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేసి క్రీడా కారులను అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అంది వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడాశక్తితో క్రీడా పోటీల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని ఆయన క్రీడా కారులకు సూచించారు క్రీడలు మనలోని చెడును బయటకు పంపి మంచిని పెంచేలా క్రీడలు మనల్ని నియంత్రిస్తాయని తెలిపారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల విద్యార్థినీ,విద్యార్థులు శారీరక ఆకృతికి మానసిక ప్రశాంతతను కోల్పోతారని ఆయన సూచించారు. స్థానిక శాసన సభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ నియోజక వర్గంలో క్రీడా వసతులు కల్పన దిశగా కృషి చేస్తానని తెలిపారు. కనీస క్రీడా వసతుల కల్పనకై జిల్లా కలెక్టరు వారు నరేగా ద్వారా తగు చర్యలు చేపట్టాలని ఆయన సందర్భంగా సూ చించారు. క్రీడా స్ఫూర్తి క్రీడ ప్రతిజ్ఞకు అనుగుణంగా క్రీడా పోటీలలో రాణించాలని ఆయన క్రీడాకారులకు పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక సంతోషం కోసం ఆడాలని సూచించారు. క్రీడా పోటీల నిర్వాహకులు తమ వంతు తమ వంతు సహకారం అవసరమైతే తప్పనిసరిగా అందిస్తానని ఆయన తెలిపారు. క్రీడలలో విజయం మనలో నూతన ఉత్తేజాన్ని పెంపొందిస్తే, ఓటమి మరో అడుగు వేయటానికి నూతన ఆలోచనలు రేకెత్తిస్తుందని జీవితంలో ఎదురయ్యే అనుకూల ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్రీడలు ఒక మం చి సాధనంగా ఉపయోగ పడతాయన్నారు. ము ఖ్యంగా క్రీడలు సమాజంలో విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని క్రీడలు ఒక మంచి స్నేహ పూర్వక వాతావరణాన్ని సృష్టిస్తాయ న్నారు క్రీడల పట్ల ఆసక్తితో క్రీడల్లో నైపుణ్యాన్ని పెం పొందించు కొని ముందుకు సాగాలని క్రీడాకారులకు సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి ముఖ్యంగా పిల్లల ఫిట్నెస్ కోసం క్రీడల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సహాయ సహ కారాలు అందిస్తున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలతో క్రీడా మైదానాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలియజేశారు. ఉప విద్యాశాఖ అధికారి సూర్య ప్రకాశరావు మాట్లా డుతూ 13 జిల్లాల నుండి 260 మంది క్రీడా కారులు పాల్గొన్నారని ప్రతి జిల్లా నుంచి నలుగురు కోచ్ లు రావడం జరిగిందని, సోమవారం క్యాంపైన్లు పోటీలు,మంగళవారం వ్యక్తిగత పోటీలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. చివరిగా ఈ పోటీలలో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచిన అండర్ 14 నుండి 5 బాల బాలికలను, అండర్ 17 నుండి 5 బాల బాలికలను క్రీడాకా రులను ఎంపిక చేసి జాతీయ స్థాయి తేదా పోటీలకు పంపడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ రాంబాబు రాజు, దెందులూరీ, రమేష్ రాజు, కళాశాల కరస్పాండెంట్ మంగిన వెంకట సత్యనారాయణ మూర్తి,పాఠశాల క్రీడా శాఖ కార్యదర్శి ఏవి శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.

## "హాస్పిటల్ కు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సిమెంట్ బెంచీలు డొనేట్" డాక్టర్ ప్రవీణ్ కుమార్





**అడ్డగూడూర్: అక్టోబర్ 28 (వార్త ప్రభ )**రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యం లో. డా.. పద్మజా సంతాన సాఫల్య కేంద్రం, హబ్సిగూడ హైదరాబాద్ సౌజన్యంతో యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డ గూడూరు మండలం లోని , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అడ్డగూడూరు ఆవరణలో ప్రజల సౌకర్యార్థం కొరకు 6-సిమెంట్ బెంచెస్ ని వేయిం చడమైనది. ఈ కార్యక్రమం లో గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి మాజి అధ్యక్షులు,కరిపే నర్సింగ్ రావు అధ్యక్షులు, కూచిపట్ల సత్యనారాయణ రెడ్డి కార్యదర్శితో పాటు మెడికల్ ఆఫీసర్ డాక్టర్.ప్రవీణ్ కుమార్,నర్సయ్య(ల్యాబ్ టెక్నీషియన్) మరియు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన ప్రెస్ క్లబ్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### జర్నలిస్టుల సంక్షేమం కోసమే పని చేస్తాం



**దంతాలపల్లి అక్టోబర్ 28 (వార్తా ప్రభ)** దంతాలపల్లి మండలంలోని ప్రింట్ మరియుఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ ( టీజేఏ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ముఖ్య అతిథి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చిల్ల నిరంజన్, గౌరవ అధ్యక్షులు గుల్ల గట్టు దాసు, పంతం సురేందర్, ప్రధానకార్యదర్శిగా, ఉడుగుల ఐలేష్ యాదవ్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి,మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు అలాగే జర్నలిస్ట సమస్యలపై నిరంతరం పోరాడుతు,కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఏ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, పాల్గొన్నారు.

## తెలంగాణలో అరాచక పాలన

### -బిఆర్ఎస్ సీనియర్ నేత రవీందర్ యాదవ్ ఆందోళన




**శేరిలింగంపల్లి,అక్టోబర్ 28 (వార్తాప్రభ):**తెలంగాణలో అరాచక పాలన నడుస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి హయాంలో రాష్ట్రంలో అశాంతి, అభద్రత నెలకొన్నదని మండిప డ్డారు. అన్యాయంగా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కావాలనే కుట్ర పూరితంగా కేసుల్లో ఇరికించేందుకు అడ్డమైన అక్రమాలన్ని చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నందున ఆయనను అడ్డుకునేందుకు కేసులతో భయపెట్టాలని చూస్తున్నట్లుగా ఆరోపించారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి అక్రమాలను భారాస అడ్డుకొని తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో ఎక్కడ అక్రమ అరెస్టులు జరగలేదన్నారు. హైదరాబాద్ లో ఏనాడు 144 సెక్షన్ పెట్టలేదన్నారు.రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పుడు 144 విధించారన్నారు. ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. ఆంక్షలతో నిర్భందించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రవీందర్ యాదవ్ అన్నారు.పోలీసులను,వారి భార్యలను రోడ్డెక్కేలా చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎద్దేవా చేశారు. సచివాలయంలో సెక్యూరిటీ విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందిని తొలగించడం అన్యాయమన్నారు.కనీసం వాట్సప్ కూడా స్వేచ్ఛగా ఉపయోగించే పరిస్థితి లేకుండా వారిపై ఆంక్షలు పెట్టడాన్ని తప్పు పట్టారు. ప్రజా పాలన అని గొప్పగా చెప్పుకునే కాంగ్రెస్ పార్టీకి.. స్వేచ్ఛ లేకపోవడమే ప్రజా పాలనా అని ప్రశ్నించారు.ప్రతి రంగాన్ని రేవంత్ రెడ్డి దెబ్బ తీశారన్నారు.దేశంలోనే నెంబర్ 1గా ఉన్న తెలంగాణను సర్వ నాశనం చేసేలా నియంత పోకడలు అవలంభిస్తున్నారని రవీందర్ యాదవ్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు.ప్రజలు తిరగబడి తరిమే పరిస్థితులు కొని తెచ్చుకుంటున్నారని హెచ్చరించారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పారెడ్డిని పరామర్శించిన బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 28 (వార్తాప్రభ) :**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం పరామర్శించారు. పుష్పరెడ్డి మోకాళ్ళకు ఇటీవలే శస్త్ర చికిత్స చేయించుకున్నారు. దీంతో బండి రమేష్ బాల నగర్ లోని ఆమె నివాసంలో సోమవారం కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమంలో యధావిధిగా చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.నాగిరెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శ్రీకాంత్ పటేల్, యుగంధర్ రెడ్డి,అస్లాం,అరుణ్, నయీమ్,కిట్టు,మధు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు అనురాగ్ చేయూత మరియు ఆదరణ కార్యక్రమము









**కాప్రా,అక్టోబర్ 27: (వార్తాప్రభ ప్రతినిధి)** కాప్రా, యెల్లారెడ్డి గూడ యందు కల అనురాగ్ నందు వృద్ధులకు చేయూత కార్యక్రమము ను నిర్వహించారు. ఇందులో చీరలు, పంచలు, వస్త్రములు, మందులు మరియు ఆరోగ్య తనిఖీ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమము ఉదయము 11.00 గంటలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ప్రీతి గ్రేస్ ముఖ్య అతిథి గా విచ్చేసి ప్రారంభించారు. సుమారు 60 మంది వృద్ధ మహిళలు మరియు పురుషులు బి. జె.ఆర్. నగర్, వాజపేయి నగర్, యెల్లారెడ్డి గూడ మరియు మధురానగర్ నుండి పాల్గొన్నారు. అనురాగ్ ఫౌండర్ డా రామ్ ముందుగా అందరికి స్వాగతం పలికారు . రమ టీచర్ అతిధిలను వేదిక మీదికి ఆహ్వానించారు . ముఖ్య అతిథి సి. ప్రీతి గ్రేస్ ,మాట్లాడుతూ వృద్ధ సమాజానికి మద్దతుగా అనురాగ్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఆమె తన ప్రసంగంలో,వృద్ధుల శ్రేయస్సును పెంపొందించడంలో ప్రేమ, కరుణ అను రెండు గుణములను కలిగి ఉండాలని తెలిపారు. అవి రెండు ఈ అనురాగ్ సంస్థ నిర్వాహకులకు మెండుగా ఉన్నవని తెలిపారు .మరియు సమాజ సేవ యొక్క ప్రాముఖ్యతను గురించి నొక్కివివరించారు . మరియు ఈ కార్యక్రమ ములో శ్రీ రామచంద్ర మూర్తి, సింగరేణి మాజీ ఉద్యోగి మాట్లాడుతూ , గత 25 ఏళ్లుగా వృద్ధాశ్రమాలు గణనీయంగా పెరగడాన్ని ఎత్తిచూపుతూ, అనురాగ్ చేపట్టే కార్యక్రమాల ఆవశ్యకతను నొక్కిచెప్పారు. వృద్ధులకు అవసరమైన సంరక్షణ మరియు సహాయాన్ని అందించడంలో డాక్టర్ రామ్ మరియు బిందుల అంకితభావాన్ని ఆయన ప్రశంసించారు.డాక్టర్ రామ్, తన ప్రసంగంలో, వృద్ధులకు సంతృప్తికరమైన జీవితాన్ని అందించడంలో శారీరక మరియు మానసిక ఆరోగ్యం మధ్య కీలకమైన సంబంధాన్ని నొక్కి చెప్పారు. సంతోషకరమైన మరియు సంతృప్తికరమైన జీవితాన్ని గడపడంలో సంపూర్ణ ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, కాంఫిడెన్స్ తో వృద్దులు అన్ని పరిస్థితులను ఎదుర్కోవాలని హాజరైనవృద్ధులకి చెప్పారు .డా. మౌనీష్ వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు,మరియు ఉచిత మందులను అందించారు.ఈ కార్యక్రమములో ఎం. గోపి రెడ్డి, బిల్డర్ స్వామి మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమమును విజయ వంతముగా నిర్వహించి నందుకు సిబ్బందికి, ఉపాధ్యాయులకు బిందు,డైరెక్టర్, కృతజ్ఞతలు తెలిపారు. చివరగా ప్రీతి గ్రేస్, రామచంద్ర మూర్తి,మరియు ఎం. గోపి రెడ్డి,లను శాలువాతోడాక్టర్ రామ్ సత్కరించారు. విచ్చేసిన ఆహ్వానితులందరికి భోజన కార్యక్రమమును ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమమునకు సహాయ సహకారములు అందించిన జోయాలుక్కాస్ ఫౌండేషన్ కి డాక్టర్ రామ్ కృతజ్ఞతలను తెలిపారు .

# "ఓపెన్ హౌస్"లో పోలీసు ఆయుధాల ప్రదర్శన!!

- అత్యవసర సేవల కోసం డయల్ 100 ● లైంగిక వేధింపుల ఫిర్యాదు కోసం షీ టీం ● "వెరీ స్మార్ట్"గా జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు ● దేశ ఉజ్వల భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ● రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్అత్యవసర సేవల కోసం డయల్ 100 ● లైంగిక వేధింపుల ఫిర్యాదు కోసం షీ టీం "వెరీ స్మార్ట్"గా జరుగుతున్న సైబర్ క్రైమ్ నేరాలు







**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీసు ఆయుధాల ప్రదర్శన (ఓపెన్ హౌస్) కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ ఎం.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని వివిధ విద్యాసంస్థల విద్యార్థులతో సీపీ ముచ్చటిస్తూ పోలీసు విధుల్లో వినియోగించే ఆయుధాల పట్ల విద్యార్థులకు అవగాహన ఉండాలని అన్నారు. యువత సత్ప్రవర్తనతోనే దేశ స్థితిగతులు ఆధారపడి ఉంటాయి అని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి విద్యార్థి బాగా చదువుకొని సమాజ సేవ చేయాలనీ అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లైంగిక వేధింపులకు గురైతే షీ టీం సంప్రదించాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 చేయాలన్నారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన వివిధ స్టాల్స్ లలో వెపన్స్ అండ్ గన్స్, షీ టీం, ట్రాఫిక్, పోలీస్ డ్యూటీస్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్ సిస్టం, డాగ్ స్క్వాడ్ బృందాలు తమ తమ విధులను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐ దామోదర్, సంపత్, మల్లేశం, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని అభినందించిన శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి,అక్టోబర్28 (వార్తాప్రభ):**విదేశీ పర్యటన ముగించుకొని రాష్ట్రానికి విచ్చేసిన రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అభినందించారు. మూసిని అభివృద్ధి చేయడంలో భాగంగా దక్షిణ కొరియాలోని సీయో నగరంలోని చెంగేయే చూన్ నదిని తిలకించడానికి ఎమ్మెల్యేల ప్రతినిధి బృందంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళ్లారు అక్కడి నుండి రాష్ట్ర అభివృద్ధి గురించి మీడియాతో మాట్లాడిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దీపావళికి ముందే బాంబులు పేలుతాయి అని రాజకీయ ఉపన్యాసం చేశారు. దీంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకుంది. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ చారి, రాజు ముదిరాజ్, శేషగిరి నాయుడు, మొయిజ్ తదితరులు పాల్గొన్నారు..

**వార్తా ప్రభ**

# హైదరాబాద్

## దిగ్విజయంగా కొనసాగుతున్న బిజెపి సభ్యత్వం!!

- మహాశక్తి మోడి, బిజెపితోనే దేశాభివృద్ధి
- రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో దిగ్విజయముగా సభ్యత్వ నమోదు కార్యక్రమం గత నెల రోజులుగా కొనసాగుతున్నది. ఈ మేరకు సోమవారం నియోజకవర్గ పరిధిలోని ఎన్టీపీసీ పి.టి.ఎస్. ప్రాంతంలో సభ్యత నమోదు కార్యక్రమంలో కందుల సంధ్యారాణి పాల్గొని నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... మోడీ నాయకత్వంలో దేశం పురోగతి సాధిస్తున్నదని తెలిపారు. మహాశక్తి మోడి, బిజెపితోనే దేశాభివృద్ధి అని తెలిపారు. ప్రజలందరూ బిజెపి సభ్యత్వం తీసుకుని మోడీ నాయకత్వాన్ని సమర్థిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజలు మెచ్చే పనులే!!

- తప్పుడు, మోసపు పనులు చేస్తే తాటతీస్తాం
- పంటను అమ్మే ఏ రైతు ఒక్క రూపాయి కూడా నష్టపోవద్దు ● సన్న వడ్లకు 500 రూపాయల బోనస్
- రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: అక్టోబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**ప్రజా ప్రభుత్వంలో ప్రజలు మెచ్చే పనులే కనిపిస్తాయని అన్నారు రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు సోమవారం నియోజకవర్గం పరిధిలోని మద్దిర్యాల, కుక్కల గూడూర్, వేంనూర్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పంటను అమ్మే ఏ రైతు ఒక్క రూపాయి కూడా నష్టపోవద్దు అని అధికారులకు తెలిపారు. రుణమాఫీతో రైతు కన్నీళ్లు తుడిచిన సీఎం రేవంత్ రెడ్డి రైతును రాజు చేయాలని సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ఈ సీజన్ నుండే అందజేయడానికి పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతు తన ధాన్యం అమ్మిన మూడు రోజుల్లో పంట డబ్బులు రైతు ఖాతాలో జమ చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. రైతులను మోసం చేసే విధంగా తూకంలో కోత విధించే అధికారుల తాట తీస్తాం అని, 24 గంటలలోపే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు.

## అవినీతి లేని సంస్థ అభివృద్ధిలో సైతం అగ్రభాగాన!!

- ప్రతి ఉద్యోగి సైతం నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి
- అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ వారోత్సవాలు ● సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్



**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)**అవినీతి లేని సంస్థ అభివృద్ధిలో కూడా అగ్ర భాగాన ఉంటుందని అవినీతి లేని సంస్థగా నిజం చేసుకోవాలంటే అందరూ నీతి నిజాయితీతో ఉండాలని అన్నారు సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్. ఈ మేరకు సోమవారం జిఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను ప్రారంభించారు మేనేజర్ లలిత్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఉద్యోగి సైతం నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి అని తెలిపారు. అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. సింగరేణి సంస్థలు అవినీతి అనే మాటకు తావు లేకుండా గొప్ప సంస్థగా నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ పూనుకొని ఆచరించాలని సూచించారు. అనంతరం సామూహిక అవినీతి నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం రామ్మోహన్, ఏరియా ఇంజనీర్ డివి రావు, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, అధికారులు వీరారెడ్డి, హనుమంతరావు, ఆంజనేయులు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అమరావతితో పాటుగా విశాఖ...బాబు సూపర్ స్ట్రాటజీ

ఏపీ సీఎం చంద్రబాబు గతంలో చేసిన తప్పులను ఈసారి అసలు చేయదలచుకోవడం లేదు. గతంలో ఆయన అన్నీ అమరావతిలోనే అన్నట్లుగానే మాట్లాడేవారు. దాంతో ఇటు ఉత్తరాంధ్రా వాసులకు అటు రాయలసీమ జనాలకు అసంతృప్తి ఏర్పడింది. దాంతో వారు 2019లో టీడీపీని ఓడించారు.ఇక అమరావతి రాజధాని ఉన్న చోట కూడా పెద్దగా ఏమీ జరగలేదు అని వారూ ఓడించారు. అలా మూడిందాలుగా బాబు పార్టీ చెడిపోయి 23 సీట్లకు పడిపోయింది. అయితే ఈసారి అలాంటి ఆలోచనలు బాబు చేయడం లేదు. అమరావతి ఏపీకి ఏకైక రాజధాని అంటూనే రాయలసీమ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నారు.అంతే కాదు ఏపీలో ఈ రోజుకీ మెగాసిటీగా ఉన్న విశాఖ సహా ఉత్తరాంధ్రా అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ ని సిద్ధం చేస్తున్నారు. ఐటీ సర్వీస్ సెక్టార్ తో పాటు సినీ పరిశ్రమ టూరిజం ప్రాజెక్టులు విశాఖతో పాటు ఉత్తరాంధ్రాకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు.విశాఖలో ఇప్పటికే ఒక అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఉండగా మరో స్టేడియం ని నిర్మించేందుకు ప్రభుత్వం ప్రతిపాదిస్తోంది. దానికి భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టుకి దగ్గరలోనే నిర్మిస్తున్నారు. తాజాగా ఈ ప్రాంతాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని పరిశీలించారు. అన్ని హంగులతో క్రికెట్ స్టేడియం ని నిర్మిస్తామని చెప్పారు.అమరావతితో పాటుగా విశాఖను అభివృద్ధి చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు.మరో వైపు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా విశాఖ నుంచి విజయవాడకు రెండు విమానాలను ఆదివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఏపీలో కీలకమైన నగరం అని దానిని తమ ప్రభుత్వం బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తుందని చెప్పారు.ఇక విశాఖలో అభివృద్ధి చూస్తే ఇప్పటికే టీసీఎస్ వచ్చేసింది. లూలూ గ్రూపు విశాఖలో మాల్స్ నిర్మాణానికి రెడీ అవుతోంది. ఇపుడు భోగాపురంలో 300 ఎకరాలలో అంతర్జాతీయ స్టేడియం ని అన్ని హంగులతో నిర్మిస్తే కనుక ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు దగ్గరలో ఉండడంతో అంతర్జాతీయ క్రీడాకారులు ఇక్కడికే వస్తారు. దాంతో అభివృద్ధి కూడా బాగా జరుగుతుందని అంటున్నారు.రానున్న రోజులలో మరిన్ని పరిశ్రమలతో పాటు రైల్వే జోన్ కూడా వస్తే విశాఖ సహా ఉత్తరాంధ్రా దశ తిరుగుతుందని అంటున్నారు. చిత్ర పరిశ్రమని కూడా విశాఖకు ఆహ్వానిస్తున్నట్లుగా ప్రభుత్వం చెబుతోంది. రుషికొండ ప్యాలెస్ ని కూడా వారి షూటింగులకు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మొత్తానికి విశాఖను కూడా అమరావతికి ధీటుగా అభివృద్ధి చెందుతుందని కూటమి ప్రభుత్వం హామీ ఇస్తోంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన 10 ఫిర్యాదులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ ధ్యానచంద్ర సూచన మేరకు అధికారులు నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 10 ఫిర్యాదులు అందుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదులు అందించిన ప్రజలతో అన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 6 అందుకున్నారు, ప్రజారోగ్యం 2, ఇంజనీరింగ్, రెవిన్యూ విభాగం లో 1 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెంగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు పరిహారం అందించి న్యాయం చేయాలి

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు కౌన్సిలర్ గుంజ శ్రీనివాసు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28: (వార్తా ప్రభ ప్రతినిధి):-** వరద బాధితులకు అన్యాయం చేయకుండా పరిహారం అందించి న్యాయం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 26వ వార్డు కౌన్సిలర్ గుంజ శ్రీనివాసు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కొండపల్లి శ్రామిక నగర్ (కొత్త గేటు), అంబేద్కర్ నగర్, ఇబ్రహీంపట్నం దుర్గా కాలనీ, ఆంజనేయ నగర్, ఖాజీమాన్యం, గాజులపేట, భీమరాజు గుట్ట, ప్రసాద్ నగర్ బాధితులు, సీపీఎం మండల కార్యదర్శి ఎం.మహేష్ తో కలిసి విజయవాడలో సబ్ కలెక్టర్ చైతన్యకు సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం వల్ల వరద బాధితులకు పరిహారం అందక నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దీనిపై అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఏం చేయలేని స్థితిలో ఉన్నారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో రీసర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితుల ఆకలి మంటలను ప్రభుత్వం గుర్తించి పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు

### పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 39 వ,డివిజనులో బిజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని

## ప్రారంభించిన రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్రమం తప్పకుండ ప్రతి నెల చివరి ఆదివారం పీఎం మోడీ తన సందేశం మాన్ కీ బాత్ కార్యక్రమం ద్వారా ఇవ్వటం జరుగుతుందనిఇటువంటి కార్యక్రమం బహుశా ఎక్కడ ఏ దేశం లో జరుగదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు ,ఎమ్ పి దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు.రాజకీయాలకు అతీతంగా సమాజం లో నెలకొనే వివిధ రంగాల అంశల సమస్యలపై, వాటి పరిష్కారం, సమాజం లో వస్తున్న రుగ్మతలు ఎదుర్కొనేలా మోడీ ప్రసంగం ఉంటుందనిరష్యా లో రామాయణ సంబందించిన ప్రదర్శనలు జరుగున్నాయన్నారు.సౌదీ అరేబియా లో మహా భారతం వారి భాష లో అనువాదన జరిగిందని దేశం గర్వించదగ్గ మోడీ నాయకత్వం, ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్నాయని ఆమె గర్వంగా చెప్పారు.6 ఏళ్ళ కు ఒకసారి సభ్యత్వ నమోదు ప్రక్రియ జరుగుతుంది..ఈ సారి సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది..కార్యకర్తల కృషి వల్ల 20 లక్షల సభ్యత్వం నమోదు దిశగా అడుగులు పడ్డాయన్నారు.సభ్యత్వ నమోదు కు వెళ్తే ఎక్కడ ప్రతిఘటన ఉండటం లేదు..పీఎం మోడీ చేసిన సేవలను రాష్ట్ర ప్రజలు గుర్తిస్తున్నారు..అమరావతి నిర్మాణయికి 15 వేల కోట్లు మంజూరైనా విషయం గుర్తు చేశారు.అశ్విని వైష్ణవ్ వర్చువల్ మీటింగ్ లో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమక్షంలో ఎర్రుపాలెం నుండి నంబూరు వరుకు ప్రత్యేక రైల్వే లైన్ ప్రకటన చేశారు..అమరావతి ఆర్థిక అభివృద్ధి కి ఈ ప్రత్యేక రైల్వే లైన్ ప్రాజెక్టు ఎంతో దోహద పడుతుంది..గత 5 ఏళ్ళ లో పోలవరం ఒక్క అంగులం కూడా కదలలేదని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.12500 కోట్లు పోలవరం కోసం కేంద్రం కేటాయించింది..డయాఫ్రామ్ వాల్ పునర్నిర్మాణానికి 900 కోట్లు పైగా నిధులు ఇవ్వటం జరిగింది..

గ్రామీణ అభివృద్ధికి 4800 కోట్లు కేంద్రం ఇస్తుందని వాటిని స్వయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు...రాష్ట్రంలో డబల్ ఇంజిన్ సర్కార్ అవసరం అని నేను మొదటి నుండి చెప్తున్నాముఎన్డీయే కూటమి ప్రభుత్వంని నమ్ముకుని నేడు ఆర్థిక వనరులు వరదలాయి పారుతున్నాయన్నారు.39 వ డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో సభ్యత్వ నమోదు పెద్ద ఎత్తున జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమె పై విదంగా మాట్లాడారు.ఆదివారం ఎంతో వేడుకగా సాగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ విజయవాడ 39 వ డివిజన్ (బిజెపి) కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర బిజెపి మండల అధ్యక్షులు పచ్చిపులుసు శివ ప్రసాద్,బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధికారప్రతినిధి గన్నవరం శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు కొత్తమాసు పిచ్చయ్య,విస్సంశెట్టి శ్రీనివాస్,బి వి శ్రీనివాస్,గోవర్ధన్,రాజు, రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా వేగవంతంగా పరిష్కరించండి

### ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్



**( సి రాజారెడ్డి) కడప, అక్టోబర్,28 :** జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో.. ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్‌తో పాటు డి ఆర్ ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి, ..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ.... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. లిప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని..బద్వేలు మండలం చెన్నాయపల్లికి చెందిన కొండమ్మ తమ ఇల్లు ఎన్. హెచ్. రోడ్డు విస్తరణలో కోల్పోయామని నష్టపరిహారం అందించాలని కోరారు.లిఎర్రగుంట్ల మండలం హనుమాన్ గుత్తి చెందిన తనకు 2022 సంవత్సరం నుండి పక్షపాతం ఇబ్బంది పడుతున్నానని ప్రభుత్వం నుండి పింఛన్ ఇప్పించాలని విన్నవించారు.అట్లూరు మండలం వేమలూరు కు చెందిన జి. యరికాలయ్య తన ఆధీనంలో ఉన్న భూమికి సంబంధించి పట్టాదారు పాసు పుస్తకం వరదలలో పోయినవని పట్టాదారు పాసు పుస్తకం కొరకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలపై హర్షంవ వ్యక్తం చేసిన రాష్ట్ర సాగునీటి సంఘాల సారధులు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :,(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రంలోని 13 జిల్లాల్లో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో ఉన్న సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరపాలని ప్రస్తుత ఎన్.డి.ఏ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం పట్ల ఆ రంగంలో గతంలో ఉమ్మడి కృష్ణాజిల్లా నుంచి పనిచేసిన రాష్ట్ర జలవనరుల శాఖ ఎపెక్స్ కమిటీ మాజీ సభ్యులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ మాజీ ఛైర్మన్ గుత్తా శివరామకృష్ణ, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ యనమద్ది పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ లు నిడమానూరు దిలీప్ కుమార్, గుండపనేని శ్రీనివాసరావు, బొర్రా అశోక్ కుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. 2014-2019 లో సాగునీటి సంఘాలు విజయవంతమై 2018 లో ప్రకాశం బ్యారేజి దిగువన కృష్ణా తూర్పు డెల్టా ప్రధాన రెగ్యులేటర్ ప్రారంభం సందర్భంగా అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆవిష్కరించిన స్థూపందగ్గర ఈరోజు ఉదయం విజయసూచిక చూపిస్తూ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ.నెం.44 ద్వారా ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించి ఈ నెల 21న నోటిఫికేషన్ జారీచేసిందని, ప్రస్తుతం రాష్ట్రంలో మేజర్, మీడియం, మైనర్ ప్రాజెక్టుల్లో 71 లక్షల ఆయకట్టుకు సంబంధించి 49,000 ప్రాదేశిక నియోజకవర్గాలకు 6,149 సాగునీటి సంఘాలకు, 245 డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు, 53 ప్రాజెక్టు కమిటీలకు ఎన్నికలు జరుగుతున్నాయని ఉమ్మడి కృష్ణాజిల్లాలో కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీలో 7.39 లక్షల ఎకరాల ఆయకట్టుకు 235 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 32 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ఒక ప్రాజెక్టు కమిటీ ఉన్నాయని నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో 3.62 లక్షల ఎకరాల ఆయకట్టుకు 106 సాగునీటి వినియోగదారుల సంఘాలు, 17 డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఉన్నాయని తెలిపారు. 2014-2019 లో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఈ సాగునీటి సంఘాల వ్యవస్థ సమర్ధవంతంగా పనిచేసిన ఫలితంగా కృష్ణా డెల్టాలో తక్కువ నీటితో డెల్టా మొత్తం సాగులోకి వచ్చి, చివరి ప్రాంతానికి కూడా సాగునీరు అందిందని తెలిపారు. అట్లాగే నాగార్జునసాగర్ ఎడమకాలువ పరిధిలో తెలంగాణ ప్రభుత్వంతో సమన్వయంతో పనిచేసి 3వ జోన్ కు కూడా సాగునీరు అందేలా కృషి చేయటం జరిగిందని తెలిపారు. గత వై.సి.పి ప్రభుత్వం 2019-2024 లో ఈ సాగునీటి సంఘాల వ్యవస్థను నిర్వీర్యం చేసి నీటి యాజమాన్యాన్ని గాలికి వదిలేయటం వలన డ్యామ్ లో నీళ్ళు వున్నా డెల్టాలో చివరి ప్రాంతానికి సాగునీరు అందక రైతులు అనేకరకాల ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దశ దిశ నిర్దేశంతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో సాగునీటి సంఘాల వ్యవస్థను పునరుద్ధరించి రాజకీయాలకు అతీతంగా రైతు ప్రతినిధులకు రైతు పొలం నుంచి డ్యామ్ వరకు నీటి యాజమాన్యంలో భాగస్వామ్యం చేయటం చాలా గొప్పవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగురైతు ప్రధాన కార్యదర్శి వల్లూరుపల్లి గణేష్, ఉమ్మడి కృష్ణాజిల్లా నీటి సంఘాల ప్రతినిధులు వీరంకి వెంకటేశ్వరరావు, మంతెన రామాంజనేయులు, జాలిపర్తి ప్రసాద్, గుమ్మడి దేవేంద్రరాజ, జంగా చెంచురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సవరణ బిల్లుతో వక్ఫ్ బోర్డు కు నష్టం

### ● ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రాజా



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):-** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే నూతన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో వక్ఫ్ బోర్డు ఆస్తులకు మరింత నష్టం జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే ఆలోచన విరామించుకోవాలని ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు అల్తాఫ్ రజా కోరారు. సోమవారం నాడు తాడేపల్లి కార్యాలయంలో మైనారిటీ వ్యవహారాల శాఖ కమిషనర్ చిట్టూరి శ్రీధర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శాలువాతో ఆయనను ఘనంగా సన్మానించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఇప్పటికే ఎన్నో అన్యాక్రాంతమై ఆక్రమణల చేతుల్లో ఉన్నాయని, దానివల్ల ముస్లిం సమాజానికి జరిగే మేలు జరగకుండా నష్టపోతున్నారని అన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ఆస్తులకు మరింత నష్టం జరిగే అవకాశం ఉందని దీనిపై ప్రభుత్వ పెద్దలకు సమగ్ర నివేదిక ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ తమ పరిధి మేరకు ముస్లిం ప్రయోజనాలకు పూర్తి కృషి చేస్తానని, సవరణ బిల్లుపై వినతులను ప్రభుత్వ పెద్దల లదృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.

## ఎరువులు విత్తనాలను తనిఖీ చేసిన అధికారులు



**చేజర్ల అక్టోబర్ 28 (వార్తాప్రభ)** మండలంలోని విత్తనాలు మరియు పురుగు మందులు ఎరువుల దుకాణాల ను పొదలకూరు ఏడిఏ శ్రీ శివ నాయక్ ఇందుకూరు పేట ఏడిఏ శ్రీరాజ్ కుమార్ తనిఖీ చేశారు.రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని సూచించారు. అలాగే రైతులు లైసెన్స్ పొందిన డీలర్ నుండి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని మరియు బిల్లు తప్పనిసరిగా తీసుకోవాలని దాన్ని పంట కోత అయ్యేవరకు ఉంచుకోవాలని తెలిపారు. రైతులు విత్తనాలను నారు పోసేముందు తప్పనిసరిగా మొలక కట్టుకోవాలని తెలిపారు .వారి వెంట మండల వ్యవసాయ అధికారి శశిధర్ ఉన్నారు.

## అనాధల మధ్య ఆనందంగా పుట్టినరోజు వేడుకలు

### ఇలాంటి వేడుకలు అందరూ సంప్రదాయంగా భావించాలి

### పలువురు వక్తలు సలహాతో కూడిన పిలుపు సలహా



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** అనాధల మధ్య పుట్టినరోజు వేడుకలు ఘనంగా, ఆనందంగా జరుపుకోవాలని ఇలాంటి కార్యక్రమాలను సంప్రదాయంగా భావించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.లయన్ గోవాడ సదాశివరావు కుమారుడు విక్రమ్ తేజ పుట్టినరోజు వేడుకలు అనాధల మధ్య ఆనందంగా జరుపుకోవడం హర్షణీయమని పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలుతో పాటుగా అభినందించారు. విక్రమ్ తేజ పుట్టినరోజు సందర్భంగా ఎస్ కే వి వి చిల్డ్రన్ ట్రస్ట్ నందు నిరుపేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమము జరగడమైనది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా రీజియన్ చైర్ పర్సన్ లయన్ డాక్టర్ అన్నాబత్తుల శరబందిరావు, (ఎమ్ జే ఎఫ్),ప్రెసిడెంట్ లయన్ పి వి హనుమంతరావు, డిస్ట్రిక్ట్ మెంబర్ లయన్ టి వెంకట నారాయణ , ట్రెజరుర్ లయన్ సి హెచ్ రూపంత్ , సీనియర్ సభ్యులు లయన్ రవి ఆంజనేయులు,లయన్ తాటి సాంబశివరావు ,లయన్ బుద్దా వెంకటేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమమును విజయ వంతం చేశారు

### మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో

## తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం ార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న పాల్గొని సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకొన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, కుటుంబ సభ్యులు అభిమానులకు సభ్యత్వం చాలా అవసరమని సభ్యత్వం ఉన్నవారు ప్రమాదవశాత్తు చనిపోతాయి 5 లక్షల బీమా వర్తిస్తోందని వెంకన్న వివరించారు.ఈ కార్యక్రమంలో 52 వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు చంటి, కామ దేవరాజ్, పునుగుపాటి చిన్న సుబ్బయ్య, గణప రాము, పల్లంటి గంగాధర్, తుపాకుల రమణమ్మ, భూదాల నంద కుమారి, పితాని పద్మ, వల్లభనేని ప్రసన్నలక్ష్మి, ఎర్రంశెట్టి పద్మ, అడ్లూరి కొండ, ఈగల సాంబ, కొప్పుల గంగాధర్ రెడ్డి, పత్తి నాగేశ్వరరావు, సురభి బాలు, రేగళ్ల లక్ష్మణరావు, ముదిరాజ్ శివాజీ, కొనికి కొండయ్య, చీపుల్ల వెంకటేశ్వరరావు,పేరం సత్యనారాయణ, బొడ్డుపల్లి శీను, అమరా మురళీకృష్ణ, అమనుల్లా, గంటా రాజు, పిల్ల సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పొదలకూరు హౌసింగ్ ఏఈ గా మల్లినేని మహేష్



**పొదలకూరు అక్టోబర్ 28 (వార్తాప్రభ)** పొదలకూరులో పనిచేస్తున్న హౌసింగ్ ఏఈ శివకుమార్ సాధారణ బదిలీలో భాగంగా వెంకటాచలం మండలం కి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో పొదలకూరు హౌసింగ్ ఏ.ఇ గా కావలి డివిజన్లో పనిచేస్తున్న మల్లినేని మహేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్ స్పెక్టర్ కృష్ణారెడ్డి వున్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన 10 ఫిర్యాదులు

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో సోమవారం ఉదయం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను కమిషనర్ ధ్యానచంద్ర సూచన మేరకు అధికారులు నిర్వహించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అధికారులు 10 ఫిర్యాదులు అందుకున్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు అధికారులు స్వీకరించిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని ఫిర్యాదులు అందించిన ప్రజలతో అన్నారు. సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అత్యధికంగా పట్టణ ప్రణాళిక విభాగం లో 6 అందుకున్నారు, ప్రజారోగ్యం 2, ఇంజనీరింగ్, రెవిన్యూ విభాగం లో 1 ఫిర్యాదులను అధికారులు అందుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, సుపరింటెంగ్ ఇంజనీర్లు పి.సత్యనారాయణ, పి సత్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ హార్టికల్చర్ రామ్మోహన్, డీఎఫ్ఓ మాల్యాద్రి, ఎస్టేట్ ఆఫీసర్ టీ శ్రీనివాస్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.ఎస్ సోమశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అనధికార సమయవేళ్ళల్లో మద్యం అమ్మకాలపై పోలీసులు మౌనమేలనోయి

● ఎక్కడధికారి అక్కడే ఏమెరుగనట్లు నటనా చాతుర్యం... ● రోడ్డు పాలౌవుతున్న పుణ్యస్త్రీల జీవితాలు....



**గుంటూరు అక్టోబర్ 28 ( వార్తాప్రభ ప్రతినిధి ) :-** నరుడు కంటికి నల్లరాయే దానంతటికదే నిలువునా బద్దలైనట్లుగా... పిల్లాపాపలతో పచ్చగా బ్రతుకుతున్న కుటుంబాలలో వర్తమాన కాలమందు మద్యపానాన్ని కారుచౌకగా ఎర్ర చూపటం మూలంగా కుటుంబాలకు కుటుంబాలే అతలాకుతలమై చేజేతులా బజారున పడుతున్న వైనం... వివరాల్లోకి వెళితే రాష్ట్ర పాలనా కూటమి ప్రభుత్వానికి ఆదాయమే ధ్యేయంగా భావిస్తూ మద్యంకు అతితక్కువ ధరను కేటాయించి అమితంగా విక్రయాలు జరిగేటట్లుగా వ్యాపారానికి బహు చక్కని వెలుసు బాటును కల్పించిన సంగతి యావన్మందికి తెలిసిన వ్యవహారమే కదా... అందులో భాగంగానే గుంటూరు నగరంలో ఏడు లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు వేకువ జామున బ్రహ్మ ముహూర్తం సమయము నుంచే విచ్చలవిడిగా మందు యేరులై పారుతుండటంతో దొరికిందే ఛాన్స్ గా మత్తామృతానికి అలవాటు పడ్డ మందు బాబులు అదే పనిగా నిత్యం పండుగ వాతావరణాన్ని తలపించేలా మద్యపానాన్ని సేవించి రోడ్డుపై ఓలలాడటమే కాకుండా దానిని ప్యాషన్ జీవితంగా మల్చుకొని వారి వారి ఇతిహాస ఆగడాలను ఇష్టమొచ్చిన రీతిలో ఇంటి సంగతిని కూడా మర్చిపోయి కైపులో పెట్రేగిపోతూ వాడెంత... వీడెంత... అంటూ బలాదూర్ తనాన్ని వ్యక్త పరుస్తూ వారి నడవడికను నిత్యకళ్యాణం పచ్చ తోరణాన్ని తలపించేటట్లు రోడ్డు మీద తూలుతూ హాయిగా నానా హంగామాను కొనసాగించుకొంటున్న దృశ్య మాలికను ప్రతివారూ వీక్షించుచున్నదే కదా... ముందు బాబులు మద్యపానానికైతే మెహర్బానికోసం కాలర్ ఎగురవేస్తూ వస్తాదు మాదిరిగా విచ్చలవిడిగా డబ్బుని దుర్వినియోగం చేయటానికి బానిసగా అలవాటు పడి , కుటుంబ పోషణకు చిల్లిగవ్వ కూడా ఇవ్వకపోవటం కారణంగా కుటుంబ పోషణ భారాన్ని వనితలు తమపై వేసుకుని కాయకష్టం చేస్తూ అరచేతి పిడికెడులో తమ కాపురాన్ని గుట్టుగా పెట్టుకుని నలుగురిలో గౌరవార్థ పూర్వకంగా కొనసాగించాలంటే అబలలకు వెన్నులో దడపుట్టుకొస్తున్న సందర్భాలు అనేకం . నేటి కాలమందు నిత్యావసర సరుకుల ధరలు భగ్గుమంటున్న తరుణంలో కుటుంబ సాఫీగా గడవటమే నానా కష్టంగా ఉండటంతో పాటుగా పిల్లలు ఆలనా పాలనా వ్యవహారమే కాకుండా చదువు నిమిత్తం అయ్యే ఖర్చులు వెరసి తడిసి మోపిడవటం మూలంగా ఆ భారం మొత్తం సాధ్వీమణులపై పడి పెను భారంగా వెంటాడుతుండటంతో ఆందోళనకు గురియై కుటుంబ పరిస్థితిని గూర్చి లోలోన మధనపడుతూ దిక్కు తోచని స్థితిలో మనశ్శాంతికి కరువై భగవంతుడా మాకు ఈ రాతేండి...అబలలుగా పుట్టడం మేం చేసిన తప్పా... అంటూ కంట తడబెట్టి పుట్టెడు దుఃఖంతో నారీ మణులు కన్నీరు మున్నీరౌతూ గంగోలు పెడుతున్న తీరు వర్ణనాతీతం. గుంటూరు పురములో వేళకాని వేళలో మద్యం అమ్మకాలు జరిపే వారిపై ఉక్కుపాదం మోపే దిశగా పోలీస్ అధికారులు సహృదయంతో స్పందించి నిక్షేపరాయుని విధులను విడనాడి , తాయిలాలు తాపాత్రాయ మత్తుకు దరిచేరకుండా అతివలు దినదిన గండంగా మందుబాబుల వికృత చేష్టలకు బలైపోతూ పడరాని పాట్లు పడుతున్న పడతీలు తమ తోబుట్టువునిగా భావించి నిత్యం యద్దేశ్చగా కొనసాగుతున్న అనధికారంగా మద్యం అమ్మకాలపై జూలం ఝులిపించి కుటుంబ పోషణకు కరువై అట్టడుగు బారినపడి మగ్గిపోతున్న కుటుంబాలకు విముక్తిదాయిని ప్రసాదించిగలరని ముక్తకంఠంతో ఇంతీలు వేడుకొనుచున్నారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు బాటలో తెదేపా ప్రభుత్వ పయనం

● ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి ● పశ్చిమ 37 వ.డివిజనులో తెదేపా సభ్యత్వ నమోదు కార్యక్రమం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీయే కూటమితో ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం నిత్యం ప్రజా సంక్షేమ పథకాలు బాటలోనే పయనిస్తోందని ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు రాజు సోలంకి అన్నారు. తెలుగుదేశం పార్టీ 37 వ డివిజన్ లో జైన్. టెంపుల్ దగ్గర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం రాజు సోలంకి చేతులు మీదుగా ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జాతీయ పార్టీ అధ్యక్షులు,నారా చంద్రబాబు నాయుడు ఆదేశాను సారం ఎమ్ పి కేసినేని శివనాథ్ చిన్ని సారధ్యములో సోమవారం 37వ అధ్యక్షులు పిల్లా సుదర్శన రావు డివిజన్లో మొదటి సభ్యత్వ నమోదు కార్యక్రమం రాజు సోలంకి చేతుల యూనిట్ ఇంచార్జ్ అడ్డూరి లక్ష్మి నమోదు చేయగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గంటా రాజు ,అమర మురళి, అల్లాడ మురళి, మెండి జ్యోతి ,అడ్డూరి లక్ష్మణ, బోసు, శ్రీరామ్, వెంకట సుబ్బారావు, మువ్వల జయరాం, శ్రీకాకుళం వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిళ్లు పట్టుకున్న పోలీసులు



**రాయదుర్గం:అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి )**గుమ్మఘట్ట మండలంలో బెల్ట్ షాపుల మీద పో లీసు లు సోమవారం దా డులు నిర్వహించారు. ఈ దాడులలో 60 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. బెల్ట్ షాపులు ఎవరూ నిర్వహించరాదని, వైన్ షాప్ ఓనర్లకు కూడా అవగాహన కల్పించారు. భవిష్యత్తులో వైన్ షాప్ ఓనర్ మీద కూడా కేసులు నమోదు చేస్తామన్నారు.

## పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ........ సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్ నందు ఉచిత వైద్య శిభిరం, రక్తదాన శిభిరం

● ప్రారంభించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశ రక్షణ, అంతర్గత పరిరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ మరియు ప్రజా శాంతి భద్రతల పరిరక్షణ కోసం అరాచక శక్తుల అణచివేసే క్రమంలో విధి నిర్వహణలో అశువులు బాసిన అమర పోలీసు వీరుల సంస్మరణ దినం సందర్భంగా నగర పోలీసులు ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.వారి త్యాగనిరతికి చిహ్నంగా వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ విధి నిర్వహణలో పోలీసు వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ సమాజ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించి వారి ప్రాణాలను త్యాగం చేసిన పోలీసు అమర వీరుల అత్యున్నత త్యాగనిరతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన "పోలీసు అమర వీరుల సంస్మరణ దినం" జరుపుకోవడం జరుగుతోంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి. సి.హెచ్.ద్వారకాతిరుమల రావు ఆదేశాల మేరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను వివిధ అంశాలపై రూపొందించిన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలోని సిటీ ఆర్మ్ డ్ రిజర్వ్ గ్రౌండ్లో సోమవారం అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారి ద్వారా ఉచిత వైద్య శిభిరం మరియు న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ వారి ద్వారా రక్తదాన శిభిరం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమాలను ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ముఖ్యఅతిదిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ..... పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం వారోత్సవాలలో భాగంగా ఈ నెల 21వ తేదీ నుండి 31వ తేదీ వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సోమవారం అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారి సహకారం తో పోలీస్ కుటుంభాల వారికి ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ఉచిత వైద్య శిభిరంలో నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో హ్యూమాటోలోజి, ఆర్థో పెడిక్ ,గైనోకాలజీ జనరల్, మెడిసిన్, న్యూరాలజి, కార్డియాలజీ, డయాగ్నోసిస్ టెట్స్, పిడియాట్రిక్ డాక్టర్ల ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, బి.పి, బ్లడ్ షుగర్ టెస్ట్, ఈ.సి.జి, డెంటల్, కంటి, టు డి ఎకో ,వంటి వైద్య పరీక్షలు మరియు వాటికి సంబందించిన సలహాలు, సూచనల తో పాటు తీసుకోవలసిన జాగ్రత్తల పై వైద్య సిబ్బంది అవగహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.అంతేకాకుండా పోలీస్ అమరవీరుల సంస్కరణ దినం వారోత్సవాలలో భాగంగా ఏ.ఆర్.,సివిల్, మరియు ట్రాఫిక్ సిబ్బంది అందరూ రక్తదాన శిభిరం కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం జరుగుతుంది. వైద్య పరీక్షలు అను గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ వారికి, న్యూ సిటీ బ్లడ్ బ్యాంక్ వారికి, కొత్త ప్రభుత్వ ఆసుపత్రి వారికీ మరియు రక్తదానం చేయడానికి వచ్చిన సిబ్బందికి అందరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ నేపథ్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటుకు కృషి చేసిన నగర పోలీస్ కమీషనర్ కి మరియు డాక్టర్లకు మరియు పోలీస్ అధికారులకు అందరికి పోలీసు కుటుంబాల వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమానికి నగర పోలీస్ కమీషనర్ తోపాటు డి.సి.పి.లు గౌతమి షాలి, తిరుమలేశ్వర రెడ్డి , కృష్ణమూర్తి నాయుడు , సి.ఎస్.డబ్ల్యూ. డి.సి.పి.లు శ్రీ ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి , ఎస్.వి.డి.ప్రసాద్ , అను హాస్పిటల్స్ డైరెక్టర్ శ్రీదేవి , ఇతర డాక్టర్స్, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐ.లు, ఆర్.ఎస్.ఐలు, సిబ్బంది మరియు వివిధ పాఠశాలల మరియు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## తహాశీల్దారికి వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు



**ఉరవకొండ:అక్టోబర్ 28 (వార్తాప్రభ)** ఉరవకొండ తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ నిధుల అవకతవకలపై సామాజిక తనిఖీలో బయటపడిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. సమగ్ర విచారణ జరిపించి నిధులు కాజేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి వారి వద్ద నుంచి సొమ్మును రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ మహబూబ్ బాషాకి వినతి పత్రం అందజేశారు.

## బామ్మ సూక్తులు



అతిగా వాగే నోరు
తెచ్చిపెట్టును చిక్కులు
సరిగా లేని తీరు
పాడుచేయును బ్రతుకులు
ఇంటిలో సదా పోరు
నలగగొట్టును మనసులు
నానాటికి దిగుజారు
కుటుంబ పరిస్థితులు
పొదుపు చేయని ఊరు
అభివృద్ధికి కడు దూరము
అసూయ కలిగిన వారు
తమకు తామే భారము
గలగల పారే యేరు
అందరి క్షేమం కోరు
చేతలు లేని మనుషులు
వట్టి సంద్రపు హోరు

-గద్వాల సోమన్న,
9966414580

## జగన్ కుటుంబ ఆస్తుల వివాదాన్ని తెలుగుదేశం పార్టీకి అంటగడితే తీవ్ర పరిణామాలు.

● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ దళిత రత్న పరిశపోగు రాజేష్.



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మీ బాబాయ్ వివేకానంద రెడ్డి గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించి దొరికిపోయారు... కోడి కత్తి దాడి మీరే చేయించుకునే అభాష్పాలయ్యారు.... ఇప్పుడు ఆస్తుల వివాదాన్ని తెలుగుదేశం పార్టీకి అంటగడితే సహించేది లేదని... కొట్టేసిన సొమ్మును పంచుకోమని వైయస్ రాజశేఖర్ రెడ్డి చెప్తే అది చేతకాక మా పార్టీపై ఏడుస్తారా.అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, దళిత రత్న పరిశపోగు రాజేష్ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ఆడవాళ్ళ చీరలపై మాట్లాడుతున్న విజయసాయి రెడ్డికి కుటుంబ సభ్యులు రాష్ట్ర మహిళలు బుద్ధి చెప్తారని జగన్ కుటుంబ ఆస్తుల గొడవలు రాష్ట్ర సమస్యగా దేశ సమస్యగా చిత్రీకరించడం హాస్యాస్పదంగా ఉందని దళిత రత్న పరిశపోగు రాజేష్ అన్నారు.

## రైతుకు ఎలాంటి సమస్య రాకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి -డీఎస్ఓ వి పార్వతి




**మచిలీపట్నం అక్టోబర్ 15 (వార్తాప్రభ ప్రతినిధి)** జిల్లాలో ఖరీఫ్ సీజన్ 2024కు సంబంధించి ధాన్యం సేకరణ సజావుగా సాగేందుకు కృషి చేయాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిణి వి పార్వతి, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ సృజన రెవిన్యూ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సోమవారం మధ్యాహ్నం నగరంలోని స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో వారు డిప్యూటీ తహసిల్దార్లు, వీఆర్వోలకు జిల్లాలో ధాన్యం సేకరణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో వారు ధాన్యం సేకరణ ప్రక్రియలో ప్యాడీ ప్రొక్యూర్మెంట్ మొబైల్ యాప్ ఉపయోగించే తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ ధాన్యం సేకరణలో కస్టోడియన్ అధికారులుగా వీఆర్వోలు, వాహన కదలిక పర్యవేక్షణ అధికారిగా (వెహికల్ మూవ్మెంట్ మానిటరింగ్ ఆఫీసర్) డిప్యూటీ తహసిల్దార్లు వ్యవహరిస్తారని, వీరు ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు రెండు షిఫ్టుల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ధాన్యం రైతు నుంచి సేకరించే క్రమంలో రైతు సేవ కేంద్రం నుంచి కేటాయించిన మిల్లుకు ధాన్యం చేరేవరకు ఇరువురు సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను పూర్తి చేస్తారన్నారు. ధాన్యం ఎంత సేకరించారు, ధాన్యం రకం, తేమ శాతం, వాహనంలో ధాన్యం లోడింగ్ అన్లోడింగ్ సమయాలు, మిల్లు పేరు తదితర వివరాలు నమోదు చేసేందుకు తప్పనిసరిగా రిజిస్టర్ ను నిర్వహించాలని సూచించారు. ధాన్యం సాధారణ రకం ఒక క్వింటాలకు రూ.2,300, ఏ గ్రేడ్ ధాన్యం రకం ఒక క్వింటాలకు రూ.2,320 ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందన్నారు. ధాన్యం సేకరణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతుకు అండగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారులు, డిప్యూటీ తహసిల్దార్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## ఉయ్యాలపల్లిలో రెవెన్యూ సదస్సు




**కలువాయి అక్టోబర్ 28 (వార్తాప్రభ)** మండలంలోని ఉయ్యాలపల్లి గ్రామంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి మండల రెవిన్యూ అధికారులు గురువారం రెవిన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రీసర్వే పూర్తి అయిన గ్రామాలనుండి ఇంకనూ భూసమస్యలు వస్తున్న నేపథ్యంలో ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామం లోని రైతులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తహాశీల్దారుకి అర్జీలను ఇవ్వడం జరిగింది.రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యలను త్వరలోనే పరిస్కరిస్తామని తహసీల్దారు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి శ్యామ్ సుందర్ రాజు రీసర్వే డి టి మంజుల మండల సర్వేయర్ విఆర్ఓ విఆర్ఎ మండల కూటమి నాయకులు చల్లా రఘురామిరెడ్డి ఉయ్యాలపల్లి గ్రామం లోని కూటమి నాయకులు గ్రామంలోని రైతులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పతనానికి విజయసాయి రెడ్డి పన్నాగం

● కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ సంచల వ్యాఖ్యలు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 28(వార్తా ప్రభ ప్రతినిధి):-** మహాభారతంలో ఏ విధంగా అయితే శకుని కౌరవుల వైపు వుంటూ కౌరవ సామ్రాజ్యాన్ని పతనానికి కుట్రలు చేసారో అదేవిధంగా వైఎస్ఆర్సిపి పతనానికి విజయసాయి రెడ్డి పన్నాగం పన్నారు అని సంచన ఆరోపణలు చేశారు కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పై వైసీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మరియు ఇతర వైసీపీ నాయకులు అన్నపై కుట్రలా అంటూ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అసలు జగన్ వైపు వుంటూ వైస్సార్సీపీ పార్టీ పతనానికి వీళ్లే పన్నాగం పన్నుతున్నారని ఎద్దేవా చేశారు.తండ్రి మరణానికి కారణము కాంగ్రెస్స్ అని మీరు తప్పుడు ప్రచారం చేస్తున్నారు,కానీ ఆనాడు జగన్ మోహన్ రెడ్డి రిలయెన్స్ యజమాని ముకేశ్ అంబానీ యే వైస్ మరణానికి కారణం అని వైస్సార్ పార్టీ కార్యకర్తల తో అంబానీ ఆస్తులపై దాడి చేయించారు. నేడు మీకు మళ్ళీ వైస్ మరణం గుర్తు వచ్చిందా అని ప్రశ్నించారు. అధికారం లోకి రాగానే అంబానీకి రెడ్ తివాచివేసి జగన్ వారికీ ఘన స్వాగతము పలుకటమే కాకుండా మోడీ ఆజ్ఞ తో రాజ్యసభ సభ్యులు గా అవకాశం కల్పించారు.ఈ తంతు అంత ప్రజలు కు తెలియదా అని విమర్శించారు.తన కుటుంబాన్ని వదులుకొని పార్టీ శ్రేయస్సు కోసం అన్న కోసం పార్టీ కోసం పాదయాత్ర చేయడం తప్పా? ఇప్పుడు షర్మిలమ్మను విమర్శిస్తున్న నాయకులంతా అప్పుడు ఏమైపోయారని ఆమె అన్నారు.మీరు అనుభవించే అధికారం ఆమె పెట్టిన బిక్ష కాదా అని ప్రశ్నించారు. ఒక ఇంటి ఆడబిడ్డ ను కన్నీళు పెట్టించడం ఒక మాజీ సీఎంగా,వైస్సార్ అభిమానులుగా మీకు మనస్సు ఎలా వచ్చింది అనిఅన్నారు.ఈ సమావేశం లో పీసీసీ మాజీ జనరల్ సెక్రటరీ పోతురాజు ఏసుదాస్,అక్కల ప్రసాద్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పురుగు మందుల దుకాణాలు తనిఖీ చేసిన అధికారులు



**అనుమసముద్రం—పేట అక్టోబర్ 28 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం ఏఎస్పేట గ్రామాల్లోని ఎరువులు పురుగు మందులు విత్తనాల దుకాణాలను నెల్లూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ శ్రీనివాసులు సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయా షాపుల్లోని రికార్డులను స్టాకు రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విత్తనాలు పురుగు మందులు ఎరువులు కొనుగోలు చేసి నప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెలిపారు. స్టాకు వివరాలను వాటి రేట్లను షాపు వద్ద పట్టికలో రాయాలని తెలిపారు.రైతులు విత్తనాలను మొలక కట్టి చూసుకొని నారు పోసుకోవాలని సూచించారు. ఒకవేళ మొలక శాతం తగ్గిన యెడల మండల వ్యవసాయ శాఖ అధికారిని సంప్రదించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పేట మండల వ్యవసాయ అధికారిని టి.రజిని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మను దర్శించుకుని అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన ఎంపీపీ రామిశెట్టి.



**ముదినేపల్లి అక్టోబర్ 28 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ ముదినేపల్లి బంటుమిల్లి రోడ్ లో..శ్రీదేవి శరన్నవరాత్రులు ముగించుకొని,ఈరోజు ఎమ్మార్వో కార్యాలయం దగ్గర వెంచేసివున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం లో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్న సమాధాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం లోమండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శీలం రామకృష్ణ,బొర్రా చలమయ్య, మండల పార్టీ అధ్యక్షులు మొట్రూ ఏసుబాబు, రాష్ట్ర బీసీ నాయకులు కోమటి విష్ణువర్ధన్, జాస్తి చంటిబాబు, సాక్షి సాయిబాబు, కూనపరెడ్డి సత్యనారాయణ,అమలేశ్వరావు,కొల్లి నాని,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు గెలుపోటములపై సోషల్ మీడియా ప్రభావం ఎంతో ఉంటుంది.

- సామాజిక అంశాలపై సోషల్ మీడియా స్పందనే మార్గదర్శకం
- మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు




**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుణదలలోని ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం విజయవాడ పశ్చిమ మరియు తూర్పు నియోజకవర్గాల సోషల్ మీడియా సభ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా మాజీ మంత్రివర్యులు, విజయవాడ పశ్చిమ వైసీపీ ఇంచార్జ్,పి ఏ సి మెంబర్ వెలంపల్లి శ్రీనివాసరావు , ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షులు దేవినేని అవినాష్, రాష్ట్ర సోషల్ మీడియా ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు దొడ్డ అంజి రెడ్డి , నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , ఎన్టీఆర్ జిల్లా వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షులు పడిగపాటి చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు. వైసీపీ సోషల్ మీడియా సభ్యులకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా సోషల్ మీడియా ఆర్గనైజింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన దొడ్డా అంజి రెడ్డిని సన్మానించారు.మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కీలక పాత్ర పోషించింది,కూటమి ప్రభుత్వం నాయకులు చేస్తున్న తప్పులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలి, దానికి సోషల్ మీడియా సభ్యులు కృషి చేయాలిజగన్ మోహన్ రెడ్డి మీద తప్పుడు నిందలు వేస్తూ కూటమి ప్రభుత్వం నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు తన అనుకూల మీడియా ద్వారా జగన్ మోహన్ రెడ్డి పై దుష్ప్రచారాలు చేయిస్తున్నాడు, సోషల్ మీడియా ఒక ఆయుధం లా వాడి ప్రజలకు వాస్తవాలు తెలిజేయాల్సిన భాద్యత ప్రతి ఒక్క వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికుడి పై ఉందన్నారు.సోషల్ మీడియా కమిటీలను మరింత పటిష్టం చేస్తామన్నారు.చంద్రబాబు నాయుడు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత, అవకాశం ఒక సోషల్ మీడియా కె ఉందన్నారు.ప్రజల గొంతుకై వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నడవాలిపెరిగిన కూరగాయల ధరలు మరియు నిత్యావసర సరుకుల ధరల గురించి నేరుగా ప్రజల వద్ద నుంచే వారి అభిప్రాయాలను సేకరించి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలిషర్మిల ని సంతృప్తి పరచడం ఎవరివల్ల కాదు గతంలో రాజశేఖర్ రెడ్డి ఉన్నపుడే షర్మిల కి ఆస్తులను పంచారు.జగన్ మోహన్ రెడ్డి గారి ఆస్తులలో కూడా సి బి ఐ కేసులు వీడిన తరువాత ఇస్తానని ఎమ్ ఓ యు రాసారని గుర్తు చేశారు.జగన్ పై షర్మిల కక్ష కట్టి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ చంద్రబాబుతో కుమ్మక్కై, చంద్రబాబు అజెండా ను అమలు చేస్తు, చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్ట్ లను చదువుతూ జగన్ మోహన్ రెడ్డి పై షర్మిల దుష్ప్రచారాలు చేస్తున్నారని వెల్లంపల్లి ధ్వజమెత్తారు.చంద్రబాబు ట్రాప్ లో షర్మిలా చిక్కుకున్నారు, కేవలం చంద్రబాబు నాయుడు మరల ముఖ్యమంత్రి అవ్వడం కోసం షర్మిలా పని చేస్తున్నారు.జగన్ మోహన్ రెడ్డి బెయిల్ రద్దు చేపించి, అరెస్ట్ చూపించేందుకు చంద్రబాబు తో కలిసి షర్మిల కుట్ర చేస్తున్నారు .వీటన్నిటిని సోషల్ మీడియా వేదికగా ప్రజలకు వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత సోషల్ మీడియా సభ్యుల పై ఉంది. ప్రజల యొక్క కష్టాలను ప్రభుత్వం దృష్టికి వచ్చే విధంగా సోషల్ మీడియా సైనికులు పని చేయాలిసోషల్ మీడియా సైనికులందరికి ఎల్లపుడు తోడుగా అండగా ఉంటామన్నారు.

# నానో టెక్నాలజీలో పట్టు సాధించాలి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రసాయనశాస్త్ర విద్యార్థులు నానో టెక్నాలజీపై మరింత పట్టు సాధించాలని మిట్ వరల్డ్ పీస్ యూనివర్శిటీ(పుణే) డిపార్ట్‌మెంట్ ఆఫ్ రీసెర్చ్ అండ్ డవలప్‌మెంట్ డీన్ ప్రొఫెసర్ మూర్తి ఎస్ఎస్ఎస్ చావాలి యాదవ్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల పీజీ రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'నానో మెటీరియల్స్ అండ్ అప్లికేషన్స్' అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్తగా హజరైన ప్రొఫెసర్ మూర్తి ఎస్ఎస్ఎస్ చావాలి యాదవ్ మాట్లాడుతూ నానో టెక్నాలజీ వినియోగం రసాయనశాస్త్రంలో విస్తృతమైందన్నారు. నూతన అంశాల ఆవిష్కరణతో పాటుగా పలు సమీకరణాలకు నానో టెక్నాలజీని వినియోగిస్తున్నారని వివరించారు. నానో పదార్థాలను వైద్యం, విద్యుత్ పరికరాల తయారీలో, పర్యావరణ పరిరక్షణకు వినియోగిస్తున్నారన్నారు. వైద్యరంగంలో సూక్ష్మజీవుల సంహారకాలుగా, మందులను శరీరంలో ప్రవేశపెటేట కారకాలుగా వినియోగిస్తున్నారని వివరించారు. విద్యుత్ రంగంలో పాక్షిక విద్యుత్ వాహకాలుగా బయో సెన్సార్లను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. నూతన ఆవిష్కరణలకు నానో టెక్నాలజీ చాలా కీలకమైనదిగా చెప్పారు. విద్యార్థులు ఈ రంగంలో ఉన్న నూతన ఆవిష్కరణలను అధ్యయనం చేసి తద్వారా మరిన్ని నూతన అంశాలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ విద్యార్థులు తమతమ రంగాలకు సంబంధించి జరిగే కార్యక్రమాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఓ శైలజ, డాక్టర్ కే కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకాంక్షయుత మండలాల పురోగతిపై సమీక్ష



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 28 (వార్తా ప్రభ ప్రతినిధి):-** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆకాంక్షయుత మండలాల ప్రోగ్రాంపై సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సునీత శర్మ అధ్యక్షత వహించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ లో బాధ్యతలు స్వీకరించిన తరువాత జీఓఐ ప్రారంభించిన నీతి ఆయోగ్ ఆధ్వర్యంలోని ఏబీపీ కార్యక్రమానికి సంబంధించిన వివిధ సూచికల ప్రస్తుత స్థితి, డెల్టా ర్యాంకింగ్, సూచికల అభివృద్ధికి ముందడుగు వేయడం వంటి అంశాలను వివరించారు. వాటిని నిర్ణీత సమయంలో అప్డేట్ చేయడం ద్వారా మెరుగులు దిద్దుకునే విషయాలపై చర్చించారు. ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, అనుబంధ సేవలు, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై బ్లాక్ స్థాయి అధికారులతో పాటు ఏబీపీ కో - ఆర్డినేటర్ తో సమీక్షించారు. అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో ఎదురవుతున్న సవాళ్లను అర్థం చేసుకుని వాటి పరిష్కారాలకు ఎంపీడీవో సూచనలు చేశారు. సమావేశంలో ఈవోపీఆర్డీ మనోజ్, ఏబీఎఫ్ శ్రీనివాస్, బ్లాక్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకులు వివికె నరసింహారావు కుమార్తె ఆకస్మిక మృతి

## అనారోగ్యంతో అకాల మృత్యువాత పడ్డ నవ వధువు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 28, (వార్తా ప్రభ ప్రతినిధి):** అనారోగ్యంతో అకాల మృత్యువాత పడ్డ నవ వధువు కుటుంబ సభ్యుల హృదయ వేధన, రోధన ఎవ్వరూ ఆపలేనిదే....... తెలుగుదేశం నాయకులు వి వి కె నరసింహారావు కుమార్తె వైష్ణవి ఆకస్మికంగా మృతి చెందారు. రెండు నెలల క్రితమే వైష్ణవి వివాహాన్ని అత్యంత ఘనంగా చేశారు. అయితే ఆమె అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందడంతో నరసింహారావు ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి. మరణ వార్త తెలియగానే పలువురు ప్రముఖులు నరసింహారావును పరామర్శించారు. మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు, విజయవాడ చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, తెలుగుదేశం నాయకులు దూండీ రాకేష్, మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, ఎంపీ పీఏ జగన్, టిడిపి నాయకులు కొణిజేటి రమేష్, విజయవాడ ఛాంబర్ అధ్యక్షులు గద్దం రవి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గద్దం సత్యనారాయణ, కుసుమంచి గణేష్, ప్రవీణ్, ప్రదీప్, గోపి , సతీష్ తదితరులు పాల్గొన్నారు. కాగా వైష్ణవి అంత్యక్రియలు సోమవారం జరిగాయి.




ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్ తో సమావేశమైన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ సోంప్రకాష్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షురాలు మహేశ్వరి జాతీయ నాయకులు పట్టెబోయిన మాలకొండయ్య యాదవ్, తట్టి అర్జున్ రావు యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుల వీరశేఖర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నాగమల్లేశ్వరి యాదవ్, యువజన నేత డాక్టర్ ఉమాపతి, దత్తాత్రేయ యాదవ్ తదితరులు..... **వార్తా ప్రభ, విజయవాడ**

# దేశానికి అంతర్జాతీయ క్రీడాకారులను అందిస్తాం!!

- క్రీడల ప్రోత్సాహం కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ
- రామగుండంలో ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు
- మార్పు చూపెడతాం... ప్రజాపాలన మెరుగు పరుస్తాం
- రాష్ట ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**పెద్దపల్లి/ గోదావరిఖని: అక్టోబర్ 28 (వార్తాప్రభ ప్రతినిధి)** దేశానికి అంతర్జాతీయ క్రీడాకారులను అందించడమే లక్ష్యంగా తెలంగాణ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ( ఎస్.జి.ఎఫ్.) తన విధులు నిర్వహిస్తుంది అని తెలిపారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్టేట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 17 గర్ల్స్ అండ్ బాయ్స్ వాలీబాల్ పోటీలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... క్రీడల ప్రోత్సాహం కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రామగుండంలో ఇంటర్నేషనల్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తామన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సింగరేణి, ప్రభుత్వ






సహకారంతో క్రీడలను ప్రోత్సహించడం కోసం నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ప్రణాళికలు చేసినట్లు వారికి పూర్తిస్థాయి సహకారం, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. యువ క్రీడాకారులు చదువుతోపాటు ఆటలపై శ్రద్ధ కనబరిచి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. క్రీడలు మానసిక, శారీర ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని శారీరకంగా అలసట కోసం నిత్యం స్టేడియంలో ఒక గంట కేటాయించి ఆటలు ఆడాలని తెలిపారు. మార్పు చూపెడతాం... ప్రజాపాలన మెరుగు పరుస్తాం అని అన్నారు. వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్, మండల విద్యాధికారి, సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, మినిమం వేజ్ బోర్డు చైర్మన్ జన ప్రసాద్, 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో విద్యార్థి క్రీడాకారులు పాల్గొన్నారు.

# బుడమేరు వరద బాధితులకు అందరికీ పరిహారం ఇవ్వాలి

- మరోసారి సరిగ్గా ఎన్యుమరేషన్ చేసి అర్హులని గుర్తించాలి
- ఇన్చార్జ్ కలెక్టర్ కు సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు వినతి



**విజయవాడ పశ్చిమఅక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ బుడమేర బాధితులకు అందరికీ పరిహారం ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇన్చార్జ్ కలెక్టర్ డాక్టర్ నీధి మీనాను బుడమేరు వరద బాధితులతో కలిసి ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని 32 డివిజన్లు వరద ముంపుకు గురైందన్నారు. పూర్తిగా జలదిగ్బంధంలో కూరుపోయాయని గుర్తుచేశారు. వారిలో చాలా మందికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాకారం అందించిందన్నారు. ఇంకా మిగిలిన వారు కూడా సరిగ్గా ఎన్యూమరేషన్ చేసి అర్హులను గుర్తించాలన్నారు. ఈ విషయాన్ని కూడా స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా తెలియజేశామన్నారు. ఎవరైతేతే ఆర్థిక సహాకారం అందలేదో వ్యక్తి గతంలో ఆర్జీ తీసుకుని సీపీఐ ఆధ్వర్యంలో ఇన్చార్జ్ కలెక్టర్కు అందజేశామన్నారు. వారుకూడా సానుకూలంగా స్పందించారన్నారు. నష్టపోయినా వరద బాధితులకు తక్షణమే ఆర్థిక సహాకారం అందించాలన్నారు. ఇప్పటికే రెండు మాసాలు గడచిందన్నారు. వెంటనే మరోసారి ఎన్యూమరేషన్ చేసి వరద బాధితులకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు కే.వీ. భాస్కరరావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణారావు, పార్టీ నాయకులు రాయన గురునాథం, గూడేల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల నుంచి పార్కింగ్ ఫీజు పనూలు తగదు

సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆటో కార్మికుల నుంచి పార్కింగ్ ఫీజు వసూలు తగదని సీపీఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు అన్నారు. సోమవారం గుడ్స్ ఆటో వర్క్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో కెనాల్ రోడ్డు రథం సెంటర్లో వార్షికోత్సవం, జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కోటేశ్వరరావు హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్స్ ఆటో వర్క్స్ యూనియన్ గత 20 సంవత్సరాలు గా ఆటో కార్మికులు ఇక్కడే జీవన ఉపాధి కొనసాగతుందన్నారు. పాతబస్తీలోని సామారంగ చౌక్, కెనల్ రోడ్డు కాళేశ్వరరావు మార్కెట్లోని వ్యాపార సముదాయాలు నుంచి ప్రజలు కొనుగోలు చేసిన సామ్రాగిని తీకెళ్లాలంటే గుడ్స్ ఆటో సౌకర్యం ఉండాల్సిందే అన్నారు. గత 20సంవత్సరాలుగా ఆటో స్టాండ్ నిర్వహణ ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ మధ్య కాలంలో కెనాల్ రోడ్డులోని పార్కింగ్ ఫీజులతో విచ్చలవిడిగా వారు తోచ్చిన పద్దతిలో పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని చెప్పారు. రూ. 50 నుంచి 100 రూపాయాల వరకు వసూలు చేస్తున్నారన్నారని అన్నారు. ఈ వసూళ్లు కాంట్రాక్టర్ ద్వారా జరుగుతోందన్నారు. అంతేకాకుండా 20 సంవత్సరాలుగా ఆటో కార్మికులు జీవనం సాగిస్తున్నా వారిని కూడా పార్కింగ్ ఫీజులు కట్టమని ఒత్తిడి చేస్తున్నారని, అది సరైన పద్ధతి కాదన్నారు. నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్పందించి ఉపాధి జీవనం కొన్నసాగించే ఆటో కార్మికుల నుంచి పార్కింగ్ ఫీజు లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల స్థితిగతులు గమనించి పార్కింగ్ ఫీజులు వసూలు విధానం లేకుండా చేయాలని చెప్పారు. రాబోయే కాలంలో ఆటో కార్మికుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ ఏఐటీయూసీగా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు కే.ఆర్ .ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు,సహకారదర్శి రమణారావు కొట్టు రమణారావు, ఉపాధ్యక్షులు కంచర్ల నాగేశ్వరరావు, గూడ్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే కరీముల్లా, పి. నాగేశ్వర్ రెడ్డి, వెంకట్రావు ,పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కెనాల్ రోడ్డు మీదగా ప్రదర్శనగా నగరపాలక సంస్థల నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్ ) కు వెళ్లి చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి గారికి విజ్ఞాపన పత్రం అందజేశారు.

# సచివాలయం ఎడ్మిన్ సెక్రటరీ పై రాజకీయ నాయకుని దాడి అమానుషం

**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సామాజిక మాధ్యమాల్లో వార్డ్ అడ్మిన్ సెక్రటరీ కోసం వైరల్ అవుతున్న ఒక వీడియో లో ఒక రాజకీయ నేత వై శశికాంత్ భూషణ్ అనే వ్యక్తి అడ్మిన్ సెక్రటరీ పై దాడి చేయమని వివాదస్పద వ్యాఖ్యలను వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తీవ్రంగా ఖండిస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ , ఎల్లప్పుడూ కూడా ఉద్యోగుల పక్షాన మరియు ఉద్యోగాలకి మేలు చేయడానికి ప్రయత్నం చేస్తారు. కానీ కొందరు కావాలని ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేసి వాళ్ల మీద దాడి చేయాలని చూస్తున్నారు. అది ప్రభుత్వ విధానం గా ఉద్యోగులను వ్యతిరేకం చేయాలని చూస్తున్నారు. ఇది ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి యొక్క విధానం కాదు అని తెలియజేస్తునము. అడ్మిన్ సెక్రటరీ పై చేసిన వ్యాఖ్యలను డిజిపి దృష్టికి తీసుకు వెళ్తామని అలాగే ఆ వ్యాఖ్యలను సుమోటోగా తీసుకొని వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ని వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ద్వారా విన్నవించుకుంటున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.షేక్ మహబూబ్ శుభాని రాష్ట్ర అధ్యక్షుడు భార్గవ్ సుతేజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్. శశిధర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్.బాజీ బాబా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర కమిటీ (వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీస్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ )సంయుక్తంగా ఈ ఘటనను ఖండించారు.

# ఇంటి తాళాలు పగలగొట్టారని ఓ మహిళ ఆవేదన



**చేజర్ల అక్టోబర్ 28 (వార్తాప్రభ)** మండలంలోని ఆదురుపల్లిలో షేక్ జమీల తన ఇద్దరు కుమారులు నివాసముం టున్నారు.ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పక్క ఇంట్లో ఉంటున్న మగ్బుల్ సాలెహ ఇమాంసా తమ ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో ఉన్న ఫర్నిచర్ మొత్తం ధ్వంసం చేసి 20 వేల రూపాయల నగదు రెండున్నర సవర్ల నల్లపూసల దండను అపహరించారని తెలిపారు. న్యాయం కోసం సంగం సిఐ దగ్గరకు వెళ్తే ఆయన మగ్బుల్ కుటుంబ సభ్యులను పిలిపించి మాట్లాడే ప్రయత్నం చేసినా వారు వినక పోగా స్టేషన్లో కూడా గొడవ చేశారని ఆ మహిళ తెలిపారు.ఆదూరుపల్లి పట్టా సర్వే నెంబరు 490ను మగ్బుల్ వారు 590 గా మార్చి అధికారులను మోసం చేసారని దీనిమీద విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని జమీలా ఆవేదన వ్యక్తం చేసింది.

# పెండింగ్ లో ఉన్న ప్రజాహిత పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

అధికారులతో సమీక్ష సమావేశంలో పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గం లో పెండింగ్ లో ఉన్న రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైన్లు, ఇండోర్ స్టేడియాల అభివృద్ధి,ప్రజాహిత పనులను వెంటనే పూర్తి చేయాలని పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి ) అధికారులను ఆదేశించారు. పశ్చిమ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో తాడిగడప లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సుజనా చౌదరి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ విద్యాధరపురం లో రూ 6 కోట్లతో నూతనంగా నిర్మించనున్న ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను, మీసాల రాజారావు బ్రిడ్జి వద్ద నుండి బి ఆర్ టి ఎస్ రోడ్డు వైండింగ్ పనులను వేగవంతం చేయాలన్నారు. అమృత్ పథకం ద్వారా మంజూరైన రూ 74 కోట్లతో తాగునీటి సరఫరా లో జాప్యం లేకుండా త్వరితగతిన టెండర్ల ప్రక్రియను ప్రారంభించి పశ్చిమ లో తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు.అలాగే కౌన్సిల్లో ఆమోదం పొందిన 41 డివిజన్లో రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. చిట్టి నగర్ సొరంగం వద్దనున్న నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే ప్రయత్నం, కొండప్రాంతాల్లో ఉన్న ప్రజానీకం వారి నిత్యవసరాలను తేలికగా సరఫరా చేయడం కోసం లిఫ్ట్ ల ఏర్పాటు కోసం అంచనాను రూపొందించాలన్నారు. నియోజకవర్గంలోని అధికారులకు వచ్చిన ఏ ఫిర్యాదు నైనా స్వీకరించి సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సుజనా అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి,ఎస్ ఇ సత్యనారాయణ, ఎస్ యి ప్రాజెక్ట్స్ ఆఫీసర్ సత్య కుమారి, ఈయి వెంకటేశ్వర రెడ్డి, జోనల్ కమిషనర్ రమ్య కీర్తన , నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో బిజెపి నేత కిరణ్ కుమార్ మృతి

నివాళులు అర్పించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.



**కూకట్ పల్లి,అక్టోబర్28 (వార్తాప్రభ):** కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలనగర్ డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సంధ్య భర్త కిరణ్ కుమార్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు సోమవారం సంధ్య నివాసానికి వెళ్లి కిరణ్ కుమార్ అకాల మరణం పట్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులను అధైర్య పడవద్దని, మేము అండగా ఉంటామని, పరామర్శించి కిరణ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఐసీడీఎస్



**గుంతకల్లు: అక్టోబర్ 28 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గాజుల బావి వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సోమ వారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగేశ్వరి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కార్యకర్త, ఆయా తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ పంటకు నీటి కోసం రైతుల ఎదురుచూపులు



● ఎమ్మెల్యే కాగిత పైనే ఆశలు

పెడన,అక్టోబరు 28 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గంలో రెండవ పంట సాగు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. లక్ష ఎకరాలు సాగులో ఉంది. ఇందులో బంటుమిల్లి కృత్తివెన్ను పెడన మండలాలకు రెండో పంట దాళ్వా అవసరం ఎంతైనా ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నియోజవర్గానికి రెండో పంట లేదు. అపరాలపైనే ఆధారపడి రైతులు సాగు చేస్తున్నారు. అయితే అపరాల సాగుకు నేల అన్ని ప్రాంతాల్లోనూ అనువుగా లేదు. దీంతో ఆ ప్రాంతాల్లో రైతులు నష్టపోవాల్సి వస్తుంది. ఈ కారణ చేతనే దాళ్వా ను రైతులు కోరుకుంటున్నారు. ముఖ్యంగా రామరాజు ఛానల్ కింద రైతులు రెండవ పంట ను గట్టిగా కోరుకుంటున్నారు. దాల్వా సాగు చేసి చాలా సంవత్సరాలు అవుతుంది. ఇప్పుడు రెండో పద్ధతి నీరు ఇస్తే పంట మార్పిడి జరిగినట్టుగా కూడా ఉంటుంది. ఫలితంగా చౌడు బారిన నెలలు కాస్త సారవంతమవుతాయని రైతులంటున్నారు. ఈ విషయంలో శాసనసభ్యులు కాగితా కృష్ణ ప్రసాద్ దృష్టి కేంద్రీకరించి తమకు రెండో పంటకు నీరు అందించేలాగా కృషి చేయాలని జింజెరు మాజీ సర్పంచులు కొమరిపాలెం వేణుగోపాల్ వెంకటరామయ్య అచ్చయ్య వారి పాలెం రైతులు కట్టా మధుసూదరావు కట్టా శ్రీనివాసరావు కోరుతున్నారు.

# ప్రారంభమైన ఎన్ఆర్ఐ గిరి పుట్టినరోజు వేడుకలు



విస్సన్నపేట,అక్టోబరు 28 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు జోష్ తీసుకువచ్చిన ప్రవాస ఆంధ్రుడు వల్లభనేని గిరి పుట్టినరోజు వేడుకలలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీ మరియు బర్తడే వీడియో సాంగ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ సీనియర్ నాయకులు నెక్కలపు వెంకటేశ్వరరావు (బద్దే) పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఒక నాయకుడు పుట్టిన రోజుకు ఫ్లెక్సీ ఆవిష్కరణ చేయడం మండలంలో ఇదే తొలిసారి సర్వత్రా అనుకుంటున్నారు

# మెరుగైన వైద్యం అందించడమే చంద్రబాబు లక్ష్యం

● రూ.48 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కొండబాబు



కాకినాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) : ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.48 లక్షల చెక్కులను 18 కుటుంబాలకు ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ఆరోగ్య రాష్ట్రంగా తీర్చిదిద్ది,పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, గత వైసీపీ ప్రభుత్వం వైద్యాన్ని పూర్తిగా విస్మరించి పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడే విధంగా పాలన సాగించిందని,అధికారం చేపట్టిన వెంటనే కూటమి ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి పాలన చేస్తుందని,బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల సునీత, మేడిశెట్టి ఈశ్వరరావు (చిన్ని) పసగడుగులు శేషగిరిరావు, పొంగా బుజ్జి, నీలకాయల సన్నీ, రిక్కా లక్ష్మి,అమలకంటి బలరాం,రెడ్నం సత్తిబాబు,తెప్పల రామలింగేశ్వరరావు, సతీష్,తాడిచర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగపరచుకోండి



కంకిపాడు,అక్టోబరు 28 (వార్తాప్రభ) : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు, సోషల్ వర్కర్ యలమంచిలి కిషోర్ బాబు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 70 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజనులకు అర్హతతో సంబంధం లేకుండా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకంలో నమోదు చేసుకోవడం వలన 5 లక్షలు వరకు ఉచితంగా వైద్య పరీక్షలు, మందులు చికిత్స చేయబడుతుందని తెలిపారు. ఈనెల 29 నుంచి ఈ పథకాన్ని అమలులోకి కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తుందని అర్హత ఉండి ఆసక్తి ఉన్నవారు సబరిజ్టర్ కార్యాలయం వద్ద అరుణ డాక్యుమెంట్స్ ఆఫీస్ యందు ఉచితంగా నమోదు చేసి ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

# సంగమూడి జడ్పీహెచ్ స్కూల్లో హస్తకళలపై అవగాహనా కార్యక్రమం




కృత్తివెన్ను,అక్టోబరు 28 (వార్తాప్రభ) : హస్తకళలపై అవగాహన పెంచేందుకు విద్యార్థి దశ నుంచే పిల్లల్లో ఆసక్తిని పెంచి మన సంస్కృతిలో అంతర్భాగమైన హస్తకళల యొక్క ప్రాభవాన్ని, వాటి యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పేందుకు కృత్తివెన్ను మండల ఎంఈఓ 1 బాలా త్రిపుర సుందరీ దేవి మరియు ఎంఈఓ 2 కే డి వి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో సంగమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు హ్యాండీక్రాఫ్ట్ సర్వీస్ సెంటర్ విజయవాడ వారిచే హస్తకళలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల దశ నుంచే హస్తకళలలో ప్రావీణ్యం సాధించి భవిష్యత్తు ప్రగతికి బాటలు వేసుకోవాలని ముఖ్య అతిథులు మరియు వక్తలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంగమూడి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు ఎల్ పద్మజారాణి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆముదార్లంకలో ఉత్కంఠ

● ఇసుక అక్రమ తరలింపు అడ్డగింత. ● వాగ్వివాదానికి దిగిన ట్రాక్టర్ల డ్రైవర్లు. ● గుంటూరు జిల్లా ట్రాక్టర్లుగా గుర్తింపు.



చల్లపల్లి/అవనిగడ్డ,అక్టోబరు 28 (వార్తాప్రభ) : సిఆర్జెడ్ పరిధిలో ఉన్న చల్లపల్లి మండలంలో ఇసుక అక్రమ రవాణా అడ్డుకోవడం అధికారులకు కత్తిమీద సాములా మారింది. ప్రభుత్వం రాష్ట్రంలో ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తుండగా వాహనదారులు ఇసుక రవాణాకు తెగబడుతున్నారు. చల్లపల్లి మండలం సిఆర్జెడ్ పరిధిలో ఉండటంతో ఇటీవల తహశీల్దార్ వనజాక్షి, ఎస్ఐ సుబ్రహ్మణ్యం తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండలంలో ఇసుక రీచ్ లకు అనుమతి లేదని ,అక్రమ రవాణాకు పాల్పడేవారిపై ఎపి వాల్టా చట్టంతో పాటు, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.మండల పరిధిలోని నదీ పరివాహక గ్రామమైన ఆముదార్లంక రేవు నుంచి ఇరవై ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణాకు పాల్పడగా రెవిన్యూ అధికారులు అడ్డుకున్నారు.గుంటూరు జిల్లాకు చెందిన ట్రాక్టర్లు పెద్ద ఎత్తున అక్రమంగా ఇసుక తరలింపుకు తెగించడంతో గ్రామంలో రహదారులు పూర్తిగా కృంగి పోయి గ్రామం నుంచి బయటకు వెళ్ళే మార్గం లేకుండా పోయింది అని ఆగ్రహించిన గ్రామస్తులు తోలకందార్లతో వాగ్వివాదానికి దిగి విష యం అధికార్ల దృష్టికి తెచ్చారు. సమాచారం అందుకున్న తహశీల్దార్ వనజాక్షి ఆదేశాల మేరకు లోడుతో ఉన్న 20 ట్రాక్టర్లను చల్లపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించడాని రెవిన్యూ సిబ్బంది ప్రయత్నించినప్పటికీ ఒక్క ట్రాక్టర్ మాత్రమే చల్లపల్లి తీసుకురా గలిగారు.ఒక దశలో అక్రమ తోలకందార్లు తాము మంత్రిగారి తాలూకా అంటూ ఇసుక రవాణాను అడ్డుకున్న గ్రామస్తులు, రెవిన్యూ సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది.ఆర్ ఐ ఘంటసాల కృష్ణ మోహన్ సహా పలువురు రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు శ్రమించారు.ట్రాక్టర్లు చల్లపల్లి తరలించేందుకు తోలకందార్లు అంగీకరించకపోవడంతో ఉద్రిక్త పరిస్థితులను నివారించేందుకు ఆర్ఐ కృష్ణ మోహన్ ఆధ్వర్యంలో సిబ్బంది ఇసుకను అక్కడే అన్ లోడ్ చేయించి వివరాలు నమోదు చేసుకుని ట్రాక్టర్లను ఒదిలేయటంతో కొన్ని గంటల పాటు కొనసాగిన ఉత్కంఠకు తెరపడింది.ఇసుక తరలింపు వ్యవహారం చల్లపల్లి మండలంలో రెవెన్యూ, పోలీసు శాఖలకు తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు చొరవ చూపాలి...

● నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లిలో పర్యటించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధ సారధి... ● రూ. 10 లక్షలతో 2 సిసి రోడ్లు మంజూరు...



నూజివీడు/ఏలూరు,అక్టోబరు 28 (వార్తాప్రభ) : ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడంలో అధికారులు ప్రత్యేక చొరవచూపాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారధి తెలిపారు. నూజివీడు రూరల్ మండలం పోతిరెడ్డిపల్లిలో సోమవారం రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి పర్యటించి స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారంపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు వివిధ సమస్యలపై అందించిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతిరెడ్డిపల్లి గ్రామంలో రూ. 10 లక్షలతో 2 సిసి రోడ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యుత్ స్థంభాల ఏర్పాటుపై సంబంధిత డిఇ తో మాట్లాడి వారంరోజుల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రామస్థులు కోరిన చేతిపంపు విషయంపై ఆయన స్పందిస్తూ పంపు ఎక్కడ వేయాలి తదితర వివరాలను యంపిడివోకు అందజేస్తే పంపు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సమీపంలోని అట్ల ఫ్యాక్టరీ నుంచి వచ్చే విషపూరితమైన నీరు చెరువులో కలుస్తోందని వచ్చిన ఫిర్యాదుపై మంత్రి స్పందిస్తూ సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆర్డిఓ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు నోటీసులు జారీ చేస్తారని తెలిపారు. ఇకపై ఫ్యాక్టరీలో నీటిని శుద్ధిచేసే యంత్రాలు ఏర్పాటు చేసుకోవాలని, శుద్ధిచేసిన నీటిని మాత్రమే బయటకు వదలాలని ఆయన స్పష్టం చేశారు. అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామ పడపర ప్రాంత రోడ్డు సమస్యను స్థానిక తహశీల్దారు, విఆర్ఓలు పరిశీలించి సమస్య పరిష్కరిస్తారని ఆయన చెప్పారు. ఎస్సీ స్మశానవాటికి కు సంబంధించిన రహదారి విషయంపై మంత్రి స్పందిస్తూ ఇందుకు సంబంధించిన 29 సెంట్ల భూమి విషయంపై జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడతానని అదే విధంగా స్థానికంగా ప్రత్యమ్నాయ చర్యలకోసం కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉమ్మడి ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోని సీసీ రోడ్లకు మహర్దశ - ఎమ్మెల్యే కాగిత



కృత్తివెన్ను,అక్టోబరు 28 (వార్తాప్రభ) : పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సోమవారం సంగమూడి గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాన్ని తదుపరి చెరుకుమిల్లి గ్రామం లోని సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రధాన రోడ్లు మరియు గ్రామాల్లోని అంతర్గత రోడ్ల నిర్మాణాలకు దూరంగా ఉందని కనీసం రోడ్ల మరమ్మతుల పనులు కూడా చేపట్ట డానికి సాహసించలేదని రోడ్డు రవాణా సంస్థను పూర్తిగా తుంగలో తొక్కిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం చేసిన ఎన్నోతప్పిదాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని ప్రస్తుత తమ ప్రభుత్వంలో పండుగ నెలకొందని... పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పల్లెల్లో... పల్లెల్లోని ప్రజలలో నిజమైన పండుగ వాతావరణాన్ని తీసుకురావడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని, ప్రజా శ్రేయస్సే తమ లక్ష్యమని తెలిపారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా సీతనపల్లి పంచాయతీకి 30 లక్షల రూపాయల నిధులు, చెరుకుపల్లి పంచాయతీకి 25 లక్షలు నిధులు కేటాయించడం జరిగిందని, త్వరితగతిన అన్ని పంచాయతీల్లోని అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం యొక్క పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు ఒడుగు తులసిరావు మండల ప్రధాన కార్యదర్శి పిన్నింటి రత్తయ్య సీతనపల్లి సర్పంచ్ సునీత ఆంజనేయులు జిల్లా కార్యదర్శి కూనసాని చిన్న,జనసేన మండల అధ్యక్షులు పి నాగమల్లేశ్వరరావు మరియు మండల ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టండి

● నిర్దేశ గడువులోగా సరైన పరిష్కారం చూపండి.

● అధికారులతో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా



విజయవాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందుతున్న ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించి, నిర్దేశ గడువులోగా సరైన పరిష్కారం చూపేందుకు అధికారులు కృషిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా.. డీఆర్వో వి.శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు తదితరులతో కలిసి అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిధి మీనా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పీజీఆర్ఎస్ వ్యవస్థపై ప్రత్యేకంగా దృష్టిసారించడం జరుగుతోందని.. జిల్లాస్థాయి అధికారులు తమ పరిధిలోని క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేసి అర్జీల పరిష్కారంపై దృష్టిసారించాలన్నారు. ఎప్పటికప్పుడు అర్జీల పరిష్కారానికి సంబంధించిన పురోగతిపై ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 157 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూ-60, పోలీస్-20, ఎంఏయూడీ-23, పంచాయతీరాజ్-10, ఆరోగ్యం-8, విద్య-5, ఎక్సైజ్-3, ఉపాధి-3, డీఆర్డీఏ-2, ఇరిగేషన్-2, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్-2, ఆర్ అండ్ బీ-2, మైన్స్ అండ్ జియాలజీ-2, వ్యవసాయం-1, ఐసీడీఎస్-1, ఉద్యాన-1, మైనారిటీ సంక్షేమం-1, మార్కెటింగ్-1, ఏపీసీపీడీసీఎల్-1, హౌసింగ్-1, డ్వామా-1, ఎండోమెంట్స్-1, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం-1, కాలుష్యం-1, సహకార-1, ఆహార తనిఖీలు-1, పౌర సరఫరాలు-1, బ్యాంకు సంబంధిత-1 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సోలార్ వెలుగులు - జిల్లా కలెక్టర్



మచిలీపట్నం,అక్టోబరు 28 (వార్తాప్రభ) : కృష్ణాజిల్లాలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూర్య పథకాన్ని వినియోగించుకోవాలి. సోలార్ సిస్టంను ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడదు. సోలార్ వినియోగం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోలార్ విద్యుత్ ఉపయోగించుకునే వారికి మిగులు విద్యుత్తును ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంది. వినియోగదారులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఈ పథకం అవకాశం కల్పిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సూర్య ఘర్ (సోలార్ రూఫ్ టాప్) ఏర్పాటు వల్ల కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుంది. ఉదాహరణగా ఒక్కో ఇంటికి సోలార్ 3 కిలో వాట్స్ సోలార్ పలకలు బిగించినట్లయితే రెండు లక్షల పదివేలు వ్యయం అవుతుంది. దీనికి కేంద్ర ప్రభుత్వం 70 వేల రూపాయలు సబ్సిడీ ఇస్తుంది. ఇక వినియోగదారుడు కట్టవలసింది ఒక లక్ష 40 వేలు మాత్రమే. దీనివల్ల వినియోగదారుడికి విద్యుత్ ఆదా అవుతుంది. మిగులు విద్యుత్తును కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసి ప్రతినెల వినియోగదారుని ఖాతాలో డబ్బు జమ చేస్తుంది. ఒక కిలోవాట్కు విద్యుత్ ఉత్పత్తి 4 యూనిట్లు వస్తుంది. కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాలో పీఎం సూర్య పథకం పట్ల ప్రజలు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నారని ఆ జిల్లాల నోడల్ అధికారి ఎం భాస్కరరావు చెప్పారు. సోలార్ ఘర్ ఏర్పాటు చేసిన వెంటనే ప్రభుత్వం సబ్సిడీ విడుదల చేస్తుందని ఆయన చెప్పారు. మోడల్ సోలార్ విలేజ్ గా ప్రతి జిల్లాలో ఐదు గ్రామాలను ఎంపిక చేసి సోలార్ వెలుగుల నింపనున్నట్లు భాస్కరరావు చెప్పారు. ఐదువేల జనాభా పైన ఉన్న గ్రామాల్లో మోడల్ సోలార్ను ఏర్పాటు చేస్తామని అటువంటి గ్రామంలో ఆరు నెలల కాలంలో వీధిలైట్లు, వాటర్ వర్క్స్ కు సోలార్ సిస్టం తో పాటు ప్రతి ఇంటి మీద సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసి గ్రామం మొత్తం సోలార్ గ్రామంగా తీర్చిదిద్దామని ఆయన వివరించారు. సోలార్ పథకాన్ని విస్తృతంగా ప్రచారం చేసి అందరూ దాని వినియోగించుకునే విధంగా ప్రతి జిల్లాకు ఒక కమిటీ ఉందని చెప్పారు. జిల్లా కమిటీకి జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా ఉంటారు. జిల్లా పరిషత్ సీఈవో, ట్రాన్స్కో ఎస్సీ ఇద్దరు నామినేటెడ్ సభ్యులు ఈ కమిటీలో ఉంటారని నోడల్ అధికారి భాస్కరరావు చెప్పారు. రాష్ట్ర మొత్తం మీద ప్రస్తుతానికి 10 లక్షల ఇళ్లకు సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేయవలసి ఉంది. ఈ పథకం కింద ఎన్టీఆర్ జిల్లాలో 210, కృష్ణాజిల్లాలో 274 సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసామని భాస్కరరావు చెప్పారు.



ఏం.భాస్కర్ రావు, జిల్లా నోడల్ ఆఫీసర్

# కృష్ణ మిల్క్ యూనియన్ దసరా కానుక18,92,485 రూపాయలు




విస్సన్నపేట,అక్టోబరు 28 (వార్తాప్రభ) : 2023-2024 సంవత్సరంలో పాల సేకరణకు రైతులకు సంబంధించి ఇన్సెం టివ్ గా 18 92 495 రూపాయలు దసరా కానుకగా విడుదల చేసినట్లు తిరువూరు పాలశీతల కేంద్రం మేనేజర్ టి సాంబశివమూర్తి తెలియజేశారు. ఆ సొమ్ము మొత్తాన్ని వేతన కార్యదర్శిలకు అందించారు.

# చాలా బలమైనది అంగన్వాడి వ్యవస్థ

● బాలల చట్టాలపై జరిగిన అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే సౌమ్య





నందిగామ,అక్టోబరు 28 (వార్తాప్రభ) : తనకు ఇష్టమైన శాఖలలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఒకటి అని స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. సోమవారం స్థానిక ఓసి క్లబ్ నందు ఐ సి డి ఎస్ సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో జరిగిన బాలల చట్టాలపై అవగాహన సదస్సులో ఎంఎల్ఏ సౌమ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా తల్లి బిడ్డలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారాన్ని ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలోనే అంగన్వాడీ కార్యకర్తలకు మరియు సహాయకులకు వేతనాలు పెంచడం జరిగిందని ఈ సందర్భంగా సౌమ్య గుర్తు చేశారు. అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేసే చిక్కిలు మరియు పౌష్టికాహారాలు పిల్లల పెరుగుదలకు ఎంతగానో తోహదపడతాయని ఆమె అన్నారు. బాల్యవివాహాలు ఎక్కడికక్కడ నిరోధించి అరికట్టే ఏకైక వ్యవస్థ అంగన్వాడి వ్యవస్థని ఆమె కొనియాడారు. అంగన్వాడి గురించి ఒక మాటలో చెప్పాలంటే చాలా బలమైన వ్యవస్థ అని అన్నారు. శాఖా పరమైన ఎటువంటి సమస్య వచ్చినా కూడా తన కార్యాలయానికి వచ్చి సమస్య పరిష్కరించుకోవచ్చని సౌమ్య తెలియజేశారు.అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు సిబ్బంది ఎమ్మెల్యే సౌమ్యను శాలువాతో సత్కరించి మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించండి




నందిగామ, అక్టోబరు 28 (వార్తాప్రభ) : ప్రజారోగ్యం పర్యావరణం పరిశుభ్రత కోసం పనిచేస్తున్న పారిశుద్ధ్య మరియు పర్మినెంట్ సిబ్బంది డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కే గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక మునిసిపల్ కార్యాలయం ఎదుట పారిశుద్ధ్య,ఇంజనీర్,పర్మినెంట్ సిబ్బంది సంఖ్యను పట్టణ విస్తరణ మేరకు తగిన విధంగా పెంచడం లేదని అన్నారు. మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసిన పారిశుద్ధ్య కార్మికులు గోపాల ఆధ్వర్యంలో కమిషనర్ కు 13 రకాల సమస్యలు తెలియజేస్తూ వెంటనే పరిష్కరించాలని కోరుతూ అర్జీని అందజేశారు.

# పి గోపాల్ కు శ్రద్ధాంజలి ఘటించిన బి.సి.నేత "భేరి"



హైదరాబాద్,అక్టోబరు 28 (వార్తాప్రభ) : బీసీ నాయకులైన పి మంగళి కిరణ్ తండ్రి గారు కీర్తిశేషులు పి గోపాల్ స్వర్గస్తులైన సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ వారి భౌతిక కాయాన్ని దర్శించి, నమస్కరించి ఘన నివాళులు తెలియజేశారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆ భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు.

# సప్తగిరి ష్రిమ్ప్స్ హేచరీస్ ను సందర్శించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



కాకినాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) : ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన బి ఎస్సీ ఫిషరీస్ అండ్ ఆక్వా కల్చర్ విద్యార్థులు కోనపాపపేటలో గల సప్తగిరి ష్రిమ్ప్ హేచరీస్ సందర్శించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవివిఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ డిపార్ట్మెంట్ విద్యార్థులు తమ క్షేత్ర సందర్శనలలో భాగంగా సముద్ర నీటిని అల్ట్రా ఫిల్టరేషన్ ద్వారా శుద్ధి చేసే విధానము,తల్లి రొయ్యల బ్రీడింగ్ టెక్నాలజీ, ఫీడింగ్, ఇన్డోర్ అండ్ అవుట్ డోర్ ఆల్గే పెంపక విధానము అలాగే పోస్టు లార్వే ప్యాకింగ్ విధానాన్ని అక్కడి సూపర్వైజర్,టెక్నికల్ సిబ్బంది సాయినాథ్ రెడ్డి,నర్సిరెడ్డి విద్యార్థులకు వివరించారు.హేచరీ డైరెక్టర్ ఎం. వెంకటేశ్వరావు , మార్కెటింగ్ మేనేజర్ జి. రాజకుమార్ హేచరీ మేనేజింగ్ పార్టనర్ పల్లా రెడ్డి విద్యార్థులకు ఈ రంగంలో మెలకువలను, అభివృద్ధి మార్గాలను తెలిపారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన సప్తగిరి హెడ్ సత్యనారాయ రెడ్డికి ఫిషరీస్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె నరసింహమూర్తి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇంచార్జి ఎన్. మూర్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహమ్మద్ అలీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన 3 సిసి రోడ్లకు శంఖుస్థాపన..

● గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం...

● రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి...





**నూజివీడు/ఏలూరు,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సోమవారం నూజివీడు మండలం అన్నవరం లో మహాత్మాగాంధీ ఉపాధిహామీ కింద రూ. 20 లక్షలు వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్ల పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి శంకుస్థాపన చేశారు. వీటిలో నందిపాము నాగేశ్వరరావు ఇంటి నుండి నందిపాము షడక్ ఇంటివరకు రూ. 5 లక్షలతో షేక్ తురావాలి ఇంటినుండి సోము కోటి వీరరాఘవులు ఇంటివరకు రూ. 10 లక్షలతో, మందపాటి నాగేంద్రుడు ఇంటి నుండి షేక్ బాషా ఇంటివరకు రూ. 5 లక్షలతో సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత గ్రామస్తులు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధికి హారతిఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పథకాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ నుంచి పెద్దఎత్తున నిర్వహించుకున్నామన్నారు. ఆ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 120 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ వచ్చే జనవరి నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతీ నెలా ఒకటోవ తేదీనే పెన్షన్ల కింద 4 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ. 1600 వందల కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు మేజరు ప్రాజెక్టులలో చింతలపూడి ఎత్తిపోతల పథకం ఒకటని, రాబోయే రోజుల్లో ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను కాల్వలగుండా పంపే ఏర్పాటును చేస్తామని మంత్రితెలిపారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పూర్తినమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మీ- రుఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఐదేళ్లలో అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దారు బి. సుబ్బారావు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మున్ముందు మరిన్ని వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లాలి..

● రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ సభ్యులకు సూచించిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్..

● రోటరీ జిల్లా 3020 గవర్నర్ రోటేరియన్ అధికారిక పర్యటన..







**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ కు రోటరీ జిల్లా 3020 గవర్నర్ రొటేరియన్ డాక్టర్ మల్లా వెంకటేశ్వరరావు విజయ నగరం నుండి వచ్చి అధికారిక పర్యటన చేశారు.. ఈ సందర్భంగా గుడివాడ క్లబ్ యొక్క శాశ్వత సేవా కార్యక్రమాలు అయిన రోటరీ వైకుంఠ ప్రస్థానం, రోటరీ మార్చురీ బాక్సులు, రోటరీ మార్చురీ బిల్డింగ్, రోటరీ భవన్ లను సందర్శించారు. అంతేకాక ఇటీవల గుడివాడ రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలతో ఏర్పాటు చేయబడిన హోర్డింగ్ కూడా తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం సేవా కార్యక్రమాలలో భాగంగా ఇద్దరు వికలాంగులకు రొటేరియన్ డాక్టర్ మలిరెడ్డి రవి కుమార్ రెడ్డి సౌజన్యంతో 17 వేల రూపాయల విలువైన రెండు ట్రైసైకిళ్లను, ఇటీవల బుడమేరు వరదలకు గురైన అరిపిరాల శివారు పోలాసివారిపాలెం గ్రామ వాస్తవ్యులకు రోటరీ డిజాస్టర్ రిలీఫ్ గ్రాంట్ నుండి ఒక్కొక్కటి రూ. 2,100 ల చొప్పున మొ త్తం రూ. 1,53,000 లు విలువచేసే 73 కిట్లను పంపిణీ చేశారు. డిజాస్టర్ రిలీఫ్ ఫండ్, రోటరీ అంతర్జాతీయ సంస్థ నుండి జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు కు అందించిన 21 లక్షల రూపాయలతో 1000 కిట్లను తయారు చేయించగా విజయవాడ బుడమేరు బాధితులకు మరియు గుడివాడ పక్కన నందివాడ మండల బండమేరు బాధితులైన పోలాసివారిపాలెం గ్రామస్తులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ ప్రాజెక్టు జిల్లా గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఐపిడిజి దత్తా స-ుబ్బారావు మరియు జిల్లా సెక్రెటరీ వై.పార్థసారథి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే ఇటీవల జరిగిన వైద్య శిబిరంలో గుర్తించబడిన దృష్టి సమస్యలు గల 55 మందికి కళ్ళజోళ్లను పంపిణీ చేయడం జరిగింది. వీటితో పాటు రెండు లక్షల రూపాయలు విలువైన సేవా కార్యక్రమాలను గుడివాడ రోటరీ క్లబ్ నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన సభలో రోటరీ జిల్లా గవర్నర్ ప్రసంగిస్తూ రోటరీ చేసేటువంటి అనేక సేవా కార్యక్రమాలను ఉదహరిస్తూ గుడివాడ రోటరీ క్లబ్, సేవా కార్యక్రమాలన్నిటిలోనూ ముందంజలో ఉందని ఇకముందు కూడా మరిన్ని వినూత్న కార్యక్రమాలతో రోటరీ కి మంచి పేరును, పబ్లిక్ ఇమేజ్ ని తీసుకువస్తారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శి జి.కిరణ్ బాబు, కౌన్సిలర్స్ జి.బాబు శ్రీకర్, డాక్టర్ పి.విశ్వేశ్వర రావు, సీనియర్ రొటేరియన్స్, పాస్ట్ ప్రెసిడెంట్స్ మరియు సభ్యులందరూ పాల్గొన్నారు.

## తెలుగు సాహిత్యం లో చెరగని ముద్ర వేసిన ఆరుద్ర!



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** కవులు సృజించే సాహిత్యం సమాజానికి అనుసంధానంగా ఉండాలని.. అలాగే ప్రజల కోసం వారి సమస్యలను ప్రతిబింబింపచేసేలా ఉండాలనీ సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షుడు కేంగారు మోహన్ సూచించారు. ఏ జి కె హైస్కూల్ లో జరిగిన మహాకవి ,భాషా పరిశోధకుడు సినీ కవి ఆరుద్ర శత జయంతి సభలో ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు. పట్టణ సాహితీ స్రవంతి అధ్యక్షుడు లంక సురేంద్ర అధ్యక్షత వహించిన సభలో స్థానిక సాహితీ ప్రముఖులు డాక్టర్ కొడాలి సోమసుందర రావు, కోగంటి గాంధీబాబు, సాహితీమిత్రులు కన్వీనర్ వసుధ బసవేశ్వర రావు, ఎల్.దనేశ్వరి, నవీన్ కుమార్, డా శ్రీను బాబు, యలమర్తి కోటేశ్వర రావు, జి. మాల్యాద్రి , వంశీ, జి.ఎం పీటర్, జి ఎస్ .భాస్కర్ రావు, సాయి లక్ష్మి, డి.బెనర్జీ, తదితరులు ప్రసంగిస్తూ ఆరుద్ర సాహిత్యం లోని వివిధ పార్శ్వాసలను స్పృశిస్తూ ప్రసంగించారు. గాయకులు పశుపులేటి శ్రీనివాస్, గొల్లేరు శ్రీనివాస్, శ్రీనివాస చక్రవర్తి ,రూప, ఆరుద్ర రాసిన సినీగీతాలను లను ఆలపించారు. కవులు వసుధ , బి వి.శ్రీనివాస, బెనర్జీ ఆరుద్ర పై కవితలు వ్రాసి వినిపించారు. ఆరుద్ర జీవితం సాహిత్యం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులనిచ్చి ప్రోత్సహించారు.

## జనసేనలో చేరికలు.. మాపై విశ్వాసాన్ని మరింతగా పెంచాయి - గుడివాడ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీకాళహస్తి కాలనీలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ సమక్షంలో సుమారు 50మందికి పైగా పార్టీ కండువాలు కప్పుకున్న శ్రీ కాళహస్తి కాలనీవాసులు.. గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ కండువాలు కప్పి.. శ్రీకాళహస్తి కాలనీ కి చెందిన కొమరాజు మణి కుమార్ వారి మిత్రులు, వీర మహిళలు కోనా శిరీషా, అనధల శారదా మరియు మహిళలు భారీగా జనసేన పార్టీ లోకి ఆహ్వానించారు. వీరిలో జనసేన వీర మహిళలు అధికంగా ఉండడం అనేది విశేషం..ఈ కార్యక్రమంలో బూరగడ్డ శ్రీకాంత్ మాట్లాడుతూ.. జనసేన పార్టీలో చేరికలు జరగడం అనేది చాలా శుభ పరిణామం అని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు.. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆయన దారిలోనే నడుస్తామని, పవన్ కళ్యాణ్ మీద అభిమానంతో, జనసేన పార్టీ సిద్ధాంతాలు తమకెంతో నచ్చుతున్నాయని ఆయన వెంట మేము కూడా ఉంటామని అన్నారు. ఎన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖ పని చేస్తోందని అంతే కాకుండా రాష్ట్రంలో అవినీతి లేకుండా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మజ్జి శ్రీనివాసరావు, ఇంటూరి గజేంద్ర వేమూరి త్రినాథ్, సాయన రాజేష్, బట్టు రవికిరణ్, వాసా నవీన్, జబీకాన్, హుస్సేన్, వినోద్, అంజి,సాయి కృష్ణ, బుడమ రాజు, బాను, జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఏఎన్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు..



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల పూర్వ విద్యార్థి సంఘం కార్యనిర్వాహక కార్యవర్గ ఎన్నికకు సర్వ సభ్య సమావేశం కళాశాల ఆవరణలో ఆదివారం ఉదయం నిర్వహించారు. ప్రతి రెండు సంవత్సరాలకు కార్యనిర్వాహక కార్యవర్గ ఎన్నిక జరుగుచున్నది. ఈ సారి జరిగిన ఎన్నికలో కార్యవర్గ సభ్యులుగా సంఘం అధ్యక్షులుగా కొడాలి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ బి. శ్యాం కుమార్, కార్యదర్శిగా డాక్టర్ ఎన్.కృష్ణ మోహన్, కోశాధికారిగా కె. శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా ఎల్.ఆర్.కె. ప్రసాద్, కె. వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా పి. కృష్ణ ప్రసాద్, ఎం. నారాయణ ప్రసాద్, ఎ. పరంధామ రావు, ఎం. రాఘవేంద్ర ప్రసాద్, కె. రంగ ప్రసాద్, డి.ఆర్.బి. ప్రసాద్, వల్లభనేని కిశోర్ లు నియమితులయ్యారు. ఈ కార్యవర్గ ఎన్నికకు కళాశాల కార్యదర్శి కె.ఎస్. అప్పారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా.. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే కూటమి ప్రభుత్వ పాలన : మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

● రూ.38 లక్షలతో గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన నాయకులు..



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా భావిస్తూ.. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగానే ముందుకు సాగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. నందివాడ మండలంలో నిర్వహించిన పల్లె పండగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మండలంలోని అరిపిరాల.. రామాపురం.. వెంకట రామాపురం.. వెన్ననపూడి గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండగలో పాల్గొన్న నాయకులకు గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా రూ.38 లక్షల నిధులతో గ్రామాల్లో నిర్మించనున్న సిసి రోడ్లకు మాజీ ఎమ్మెల్యే రావి మరియు కూటమినేతరు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన సభల్లో మాజీ ఎమ్మెల్యే రావి.. కూటమి నాయకులు మాట్లాడారు.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కష్టపడుతున్నారని కూటమి నాయకులు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారన్నారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే రాము నాయకత్వంలో.. గుడివాడలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని నాయకులు పేర్కొన్నారు. పల్లె పండుగ కార్యక్రమాల్లో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,తమ్మలపల్లి సర్పంచ్ రాధాకృష్ణ, చేకూరు జగన్ మోహన్ రావు, ముల్లపూడి రమేష్, మద్దాలి ఇస్సాకు, యార్లగడ్డ రవి.. అరిపిరాల గ్రామ టిడిపి నాయకులు చింత కమలయ్య, రామకూరు సాల్మన్ రాజ్, రాజేష్, గంగాధర్ రావు, విశ్వేశ్వరరావు.. రామాపురం నాయకులు.. అందుగుల ఏసు పాదం, మేడేపల్లి ప్రసాద్, కర్రా ఇస్రేల్, వీర్ల స్వామి, మేడేపల్లి యోబు.. వెంకట రామాపురం నాయకులు కాకారాల సురేష్ సర్పంచ్, శివ లక్షణ, లక్ష్మణరావు, అందుగుల యోకాబు.. వెన్ననపూడి నాయకులు కోనేరు వెంకన్న, సర్పంచ్ బాబి, పొట్టూరు స్వామి, సూరపనేని సురేష్, మరియు మండల టిడిపి పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యశాఖలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు..



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** పురపాలక సంఘ ప్రజారోగ్యశాఖలో సోమవారం మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీషనర్ పి. శ్రీనివాసరావు లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. నెహ్రూ చౌక్ సెంటర్, రాజేంద్రనగర్,ఏలూరు రోడ్డు, కోతిబొమ్మసెంటర్, బంటుమిల్లిరోడ్, విజయవాడరోడ్,బైపాస్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ రోడ్డు, బేతవోలు ధనియాల పేట ఇందిరా నగర్ కాలనీ & వాంబే కాలనీ మొదలగు ఏరియాలలో శానిటేషన్ వెహికల్స్ తో చెత్తచెదారమును తొలగించి సున్నము మరియు బ్లీచింగ్ పౌడర్ చల్లించుట జరిగినది. బేతవోలు హిందూ స్మశాన వాటిక, ముస్లిం స్మశాన వాటిక, పరిసర ప్రాంతాలను తనిఖీ చేయడంతో పాటు శానిటరీ సిబ్బందికి తగు సూచనలు చేశారు. మధ్యాహ్నం 1,5,6,10,12, 15,17,19,22,28 మరియు 33 వార్డుల నందు జరిగిన గ్యాంగ్ వర్క్ ను సందర్శించి వార్డులలో డ్రైన్ క్లీనింగ్ మరియు పిచ్చిమొక్కలు, కాలువ పోగులను తొలగించడాన్ని పర్యవేక్షించడం.. అలాగే 13వ వార్డు, బంటుమిల్లి రోడ్ లోని దీపావళి బాణసంచా షాపును తనిఖీ చేయడం జరిగినది. అలాగే పట్టణములో అన్ని ప్రధాన రహదారులలో ఉదయం 5-30 నుండి ఉదయం 6-30 వరకు బ్రషింగ్.. ప్రతిరోజు సాయంత్రం 3 వార్డులలో ఫాగింగ్ చేయించుట జరుగుచున్నది. పట్టణ ప్రజలు వారి ఇంటి నుండి వచ్చే చెత్తను తడి & పొడిగా విభజించి మున్సిపల్ వాహనములకు అందించవలసిందిగా కమిషనర్ శ్రీనివాసరావు కోరారు.

## ఘనంగా హాస్యరస శిరోమణి సూర్యకాంతం శత జయంతి వేడుకలు..



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** సహజనటి హాస్యరస శిరోమణి సూర్యకాంతం శత జయంతి సందర్భంగా గుడివాడ శ్రీనివాస సెంటర్ లోని శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆంధ్ర ప్రదేశ్ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. కార్యక్రమ ప్రారంభంలో సూర్యకాంతం చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ సేవా సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు భవిరి శంకర్ నాథ్, జిల్లా అధ్యక్షులు చింతలూరి సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శంకర్ నాథ్ మాట్లాడుతూ సహజ నటి సూర్యకాంతం నటన వైభవం గూర్చి వివరిస్తూ ఆమె 700 కు పైగా చిత్రాలలో జీవించారని అలాంటి నటి మరొకరు లేరన్నారు. చింతలూరి మాట్లాడుతూ వారి నటనా చాతుర్యాన్ని కీర్తిస్తూ ఆమె విగ్రహ ప్రతిష్ఠకు కృషిచేస్తానన్నారు. పుల్లెటికుర్తి శ్రీనుబాబు, యువజన విశ్వబ్రాహ్మణ నాయకుడు గానుగుల రాజా, యలమర్తి కోటేశ్వరరావు, గునుకుల మాల్యాద్రి, పసుపులేటి శ్రీనివాస్, సంభాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 43వ ఆంధ్రప్రదేశ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో కృష్ణాజిల్లా బాలుర జట్టుకు ద్వితీయ స్థానం..



**గుడివాడ,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** 43వ ఆంధ్రప్రదేశ్ జూనియర్స్ రాష్ట్రస్థాయి బాలుర మరియు బాలికల ఖో ఖో పోటీలు చిత్తూరు జిల్లా కాణిపాకం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు జరిగాయి.. ఈ పోటీల నందు కృష్ణాజిల్లా బాలుర జట్టు ద్వితీయ స్థానం సాధించింది.. ఈ ఆటల పోటీల బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గరిమెళ్ళ ప్రసాద్ చిత్తూరు పార్లమెంటు సభ్యులు మరియు పూతలపట్టు నియోజవర్గం శాసనసభ్యులు మురళీమోహన్ మరియు శాప్ చైర్మన్ ఏ. రవి నాయుడు విజేతలకు బహుమతి ప్రధానం చేశారని కృష్ణాజిల్లా ఖో ఖో సంఘం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మరియు గుడివాడ ఉపవిద్యాశాఖ అధికారిని ఐ. పద్మారాణి కృష్ణాజిల్లా కామన్ బోర్డ్ సెక్రటరీ షేక్ జాన్ సాహెబ్ ఎస్ .పి .ఎస్. పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి .ఎం. ఈ .రాణి పాఠశాల సిబ్బంది అభినందించిన అధ్యక్ష మరియు కార్యదర్శుల మడక ప్రసాద్ మరియు మద్దినేని సత్యప్రసాద్ తెలియజేశారు.

## ఎన్.ఎస్.పి కాల్వలకు మరమ్మత్తులు చేపట్టండి-ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

● మైలవరంలో ఎన్.ఎస్.పి అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన



**మైలవరం,అక్టోబరు 28 (వార్తాప్రభ) :** ఎన్.ఎస్.పి కాల్వలకు సాధ్య మైనంత త్వరగా మరమ్మత్తులు చేపట్టా లని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అధికారులను ఆదేశించారు మైలవరం పట్టణంలోని శాసనసభ్యుల కార్యాలయంలో ఎన్.ఎస్.పి అధికారు లతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ఇటీవల సంభవించిన వరదల కారణం గా మైలవరం నియోజకవర్గ పరిధిలోని నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ (ఎన్.ఎస్.పి) కాల్వలకు ఏర్పడిన గండ్లు పూడ్చివేతకు యుద్ధప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని సూచించారు.కొండపల్లి మేజర్, జక్కంపూడి మేజర్, చెవుటూరు మేజర్, వెల్వడం మేజర్, జమలాపురం మేజర్, రంగాపురం మేజర్, నూజివీడు, మైలవరం బ్రాంచ్ కాల్వలకు పలుచోట్ల గండ్లు పడ్డాయన్నారు.దీని కారణంగా ఆయకట్టుకు సాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతాయని పేర్కొన్నా రు.నవంబర్ 15 నుంచి సాగర్ జలాలు విడుదల చేయనున్న దృష్ట్యా ఎటువంటి ఆటంకాలు లేకుండా కాల్వలకు మరమ్మత్తులు చేపట్టి రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా సకాలంలో సాగునీరు సరఫరా చేసి చెరువులను నింపాలన్నారు.రైతులతో సమన్వయం చేసుకుని సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ఎన్.ఎస్.పి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,తదితర అధికారులు,స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188